విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 232 | volume: 1, Issue: 232 | ఆదివారం 22 మార్చి 2026 పేజీలు : 8 వెల : 3.00

## రంజాన్ సందర్భంగా కేసీఆర్‌ను కలిసిన ముస్లిం నేతలు



**ఎర్రవెల్లి:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఆయన ఎర్రవెల్లి నివాసంలో ముస్లిం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పండుగ సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ స్నేహపూర్వక వాతావరణంలో భేటీ కొనసాగింది. ఈ సమావేశంలో కేసీఆర్ చిన్ననాటి స్నేహితుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మహమ్మద్ జహంగీర్‌తో పాటు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జుబేర్ మహమ్మద్ మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పండుగ సందర్భంలో కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన వారు కేసీఆర్‌తో స్నేహపూర్వకంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా కేసీఆర్ ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ సమాజంలో శాంతి, సామరస్యాన్ని పెంపొందించేలా ఉండాలని ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా పరస్పర గౌరవం, సోదరభావం మరింత బలపడాలని పేర్కొన్నారు. భేటీ సందర్భంగా పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ కేసీఆర్, మహమ్మద్ జహంగీర్ మధ్య స్నేహ బంధం మరింత స్పష్టమైంది. పండుగ వేళ ఇలాంటి సమావేశాలు సామాజిక ఐక్యతను బలోపేతం చేస్తాయని వారు అభిప్రాయపడ్డారు. మొత్తంగా ఈ భేటీ రంజాన్ పండుగ ఆత్మను ప్రతిబింబిస్తూ, మత సామరస్యానికి నిదర్శనంగా నిలిచింది. పండుగ సందర్భంలో పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకోవడం ద్వారా సామాజిక ఐక్యత మరింత బలపడుతుందని స్పష్టం అయ్యింది.

## ఈద్గాలను సందర్శించిన పోలీస్ కమిషనర్..



**వరంగల్ :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఈద్గాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. హన్మకొండలోని బొక్కలగడ్డ, పోతన నగర్ ఈద్గాల్లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్థానిక అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలనలు నిర్వహించారు. భక్తుల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలిస్తూ అవసరమైన సూచనలు చేశారు. ప్రార్థనలు సజావుగా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు ముందస్తు ప్రణాళికతో భద్రతా చర్యలు చేపట్టినట్లు వివరించారు. ముఖ్యంగా ఈద్గాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించడంతో కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగింది. ఈ తనిఖీల్లో స్థానిక ఏఎస్పీ శుభం, ఏసీపీ నర్సింహారావు తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు. భద్రతా ఏర్పాట్లను సమీక్షిస్తూ అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ప్రజల సహకారం కూడా ఎంతో కీలకమని పేర్కొన్నారు. మొత్తంగా రంజాన్ పర్వదినం సందర్భంగా వరంగల్ నగరంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా అమలు కావడంతో వేడుకలు ప్రశాంతంగా జరుగుతున్నాయని పోలీసులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి పండుగల సమయంలో సమగ్ర ప్రణాళికతో భద్రతను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.

## గోవర్ధన్ పరిక్రమలో రాష్ట్రపతి...



**డెస్క్:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మథురలోని పవిత్ర స్థలాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దంగ్ఘాటి ఆలయంలో దర్శనం చేసుకుని ఆరతి నిర్వహించిన ఆమె, భక్తి భావంతో గోవర్ధన్ పరిక్రమలో కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం విశేషంగా నిలిచింది. గోవర్ధన్ పరిక్రమ సందర్భంగా రాష్ట్రపతి అంతర్జాతీయ అరణ్య దినోత్సవం సందర్భంగా ఒక మొక్కను నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతను తెలియజేస్తూ, ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిదని ఈ చర్య ద్వారా సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు చిహ్నంగా నిలిచింది. అనంతరం రాష్ట్రపతి మానసీ గంగ అనే పవిత్ర సరస్సు వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ప్రాంతం ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉండటంతో, అక్కడ పూజలు నిర్వహించడం భక్తులకు ప్రేరణగా మారింది. రాష్ట్రపతి సందర్శనతో ఆ ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెరిగింది. ఈ పర్యటనలో రాష్ట్రపతి సంప్రదాయాలను పాటిస్తూ భక్తి భావంతో కార్యక్రమాలు నిర్వహించడం విశేషంగా కనిపించింది. దేశంలోని ఆధ్యాత్మిక వారసత్వాన్ని గౌరవిస్తూ, పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె చర్యలు సూచిస్తున్నాయి. మొత్తంగా ఈ సందర్శన భక్తి, సంస్కృతి, పర్యావరణ పరిరక్షణ అనే మూడు అంశాల సమ్మిళితంగా నిలిచింది. రాష్ట్రపతి చర్యలు ప్రజలకు సానుకూల సందేశాన్ని అందిస్తూ, పర్యావరణం మరియు ఆధ్యాత్మికత మధ్య ఉన్న సంబంధాన్ని గుర్తు చేస్తున్నాయి.

## కమల్ హాసన్ స్పందనపై విమర్శలు



**డెస్క్:** సినీ నటుడు విజయ్ రాజకీయ పార్టీ స్థాపన, తమిళనాడులో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన పోటీపై అడిగిన ప్రశ్నకు ప్రముఖ నటుడు కమల్ హాసన్ స్పందించిన తీరు వివాదాస్పదంగా మారింది. మీడియా సమావేశంలో ఈ అంశంపై ప్రశ్నించగా, ఆయన ఇచ్చిన సమాధానం సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతూ చర్చనీయాంశమైంది. తమిళనాడులో రాజకీయ పరిణామాలు, ముఖ్యంగా డీఎంకే పార్టీతో పొత్తులపై కమల్ హాసన్ మాట్లాడుతున్న సమయంలో మీడియా ప్రతినిధులు విజయ్ పార్టీ గురించి ప్రశ్నించారు. పెరంబూర్ నియోజకవర్గం నుంచి విజయ్ పోటీ చేసే అవకాశాలపై మీ అభిప్రాయం ఏమిటని అడిగారు. దీనికి కమల్ హాసన్ నవ్వుతూ, “ఆ విషయాలు నాకెందుకు? నాకు చాలా పనులు ఉన్నాయి, వాటిపైనే దృష్టి పెట్టాలి” అని సమాధానమిచ్చారు. ఈ వ్యాఖ్యలు బయటకు రావడంతో నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఒకే రంగానికి చెందిన సహనటుడు రాజకీయాల్లోకి వస్తే కనీసం శుభాకాంక్షలు తెలియజేయడం సాధారణ మర్యాద అని, కానీ ఇలాంటి నిర్లక్ష్య వ్యాఖ్యలు చేయడం తగదని విమర్శిస్తున్నారు. కొందరు ఆయన వ్యాఖ్యలను అసభ్యంగా అభివర్ణిస్తూ సోషల్ మీడియాలో విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే కమల్ హాసన్ తన రాజకీయ, సినీ కార్యక్రమాలపై దృష్టి పెట్టాల్సి ఉందని కూడా పేర్కొన్నారు. రజనీకాంత్, నెల్సన్ దిలీప్‌కుమార్‌లతో కలిసి తాను నటిస్తున్న చిత్రంపై స్పందిస్తూ, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఆ సినిమా షూటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. రాజకీయాలతో పాటు సినిమాల్లో కూడా బిజీగా ఉన్నానని వెల్లడించారు. మొత్తంగా ఈ ఘటన సినీ, రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తుండగా, ప్రముఖుల వ్యాఖ్యలు సోషల్ మీడియాలో ఎలా స్పందన కలిగిస్తాయో మరోసారి స్పష్టమైంది. విజయ్ రాజకీయ ప్రస్థానంపై, కమల్ హాసన్ వ్యాఖ్యలపై ముందున్న రోజుల్లో మరిన్ని చర్చలు జరిగే అవకాశం కనిపిస్తోంది.

## అధికారి ఆత్మహత్య వివాదం..



**చండీగఢ్:** పంజాబ్‌లో ఒక అధికారి ఆత్మహత్య కేసు రాజకీయంగా పెద్ద కలకలం రేపింది. అమృత్‌సర్‌కు చెందిన వేర్‌హౌస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ గగన్‌దీప్ సింగ్ రంధావా ఆత్మహత్యకు ముందు విడుదల చేసిన వీడియోలో రవాణా శాఖ మంత్రి లాల్‌జిత్ సింగ్ భుల్లర్‌పై తీవ్ర ఆరోపణలు చేయడంతో వివాదం చెలరేగింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విషయం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఆ వీడియోలో గగన్‌దీప్ సింగ్ రంధావా తాను విషపదార్థం తీసుకున్నట్లు పేర్కొంటూ, మంత్రి సహాయకుడికి టెండర్ ఇవ్వాలని తనపై ఒత్తిడి తెచ్చారని ఆరోపించాడు. అయితే తాను నిబంధనలకు అనుగుణంగా సరైన బిడ్డర్‌ను ఎంపిక చేశానని, దీనివల్ల తనపై ఒత్తిడి పెరిగిందని వివరించాడు. ఈ ఆరోపణలు బయటకు రావడంతో ప్రభుత్వం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. మంత్రి లాల్‌జిత్ సింగ్ భుల్లర్ తన పదవికి రాజీనామా చేశారు. తనపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అసత్యమని పేర్కొంటూ, నిజానిజాలు వెలుగులోకి రావడానికి నిష్పక్షపాత విచారణ జరగాలని తాను కోరుతున్నానని తెలిపారు. విచారణ పూర్తయ్యే వరకు తన పదవిని వదులుకోవడం సముచితం అని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఇక ఈ ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిగేలా చూడాలనే ఉద్దేశంతోనే మంత్రి రాజీనామా చేయాలని సూచించినట్లు ముఖ్యమంత్రి భగవంత్ మాన్ తెలిపారు. ఈ కేసు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారగా, విచారణ ఫలితాలపై అందరి దృష్టి నిలిచింది.

## ఇరాన్‌పై దాడులు ముమ్మరం చేస్తాం



**డెస్క్:** ఇరాన్‌పై వచ్చే వారం నుంచి సైనిక దాడులు మరింత తీవ్రతరం చేస్తామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ హెచ్చరించారు. ఇజ్రాయెల్, అమెరికా కలిసి సంయుక్త వైమానిక దాడులను మరింత ఉద్ధృతం చేయనున్నట్లు ఆయన వెల్లడించినట్లు ఇజ్రాయెల్ మీడియా పేర్కొంది. ఇరాన్ పాలక వ్యవస్థతో పాటు ఆ దేశానికి కీలకమైన మౌలిక సదుపాయాలపై దాడులను మరింత పెంచుతామని కాట్జ్ స్పష్టం చేశారు. పశ్చిమాసియాలో ఇజ్రాయెల్ భద్రతకు, అమెరికా ప్రయోజనాలకు ముప్పు తొలగించే దిశగా చర్యలు కొనసాగిస్తామని తెలిపారు. ఇరాన్ సైనిక సామర్థ్యాలను దెబ్బతీయడమే కాకుండా, ఆ దేశ పాలనా యంత్రాంగం, కమాండర్లు, వ్యూహాత్మక వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుంటామని పేర్కొన్నారు. అణు ముప్పును పూర్తిగా తొలగించడం కూడా తమ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని తెలిపారు. ఇదిలా ఉండగా, ఇరాన్‌పై సైనిక చర్యను క్రమంగా తగ్గించే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించారు. అయితే ఆ ప్రకటనకు తక్కువ సమయంలోనే ఇజ్రాయెల్ రక్షణ మంత్రి నుంచి వచ్చిన ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. ఇక ఇజ్రాయెల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహూ కూడా ఇరాన్‌పై యుద్ధం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఇరాన్ అణు ముప్పును నిర్మూలించడం, ఆ దేశ సైనిక శక్తిని బలహీనపరచడం, ప్రజలకు స్వేచ్ఛ కల్పించడం తమ ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు



**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం(మన వార్త) మార్చ్ 21**సిరికొండ గ్రామంలో గంగా-జమునా తెహజీబ్‌కు ప్రతీకగా ఒక అభినందనీయ కార్యక్రమం జరిగింది. గ్రామ ఉప సర్పంచ్ గ్యామా శోభన్ ఆధ్వర్యంలో స్థానిక మసీదులో ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్యామా శోభన్ గారు ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, కులమతాలకు అతీతంగా అందరం ఐకమత్యంతో కలిసి జీవించాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజల మధ్య సౌభ్రాతృత్వం పెంపొందించే ఈ కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంది.

# ఆలయ విగ్రహాల కోసం రూ.80 వేల విరాళం



**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (మన వార్త) మార్చ్ 21**సిరికొండ శ్రీ శేష సాయి లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన కోసం భక్తులు రూ.80 వేల విరాళాన్ని అందజేశారు. ఆలయ అభివృద్ధికి గ్రామస్థులు, భక్తులు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా దాతలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్ రెడ్డి, నర్సింగ్, పార్వత గంగాధర్, శ్రీనివాస్, కుమ్మరి భాను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చేతి పంపు ప్రారంభించిన సర్పంచ్ జీవన్ రెడ్డి



**కొడిమ్యాల:మార్చి 21 మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల మండల కేంద్రంలో 12వ వార్డులో ఈరోజు బోరుకు చేతిపంపు బిగించి సర్పంచ్ జీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సయ్య, వార్డ్ మెంబర్లు మహేందర్, రాధ, రాజనర్సింగరావు, కృష్ణవేణి, శ్రీజ, గౌతమి, మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్నిరైతులు వినియోగించుకోవాలి



**-ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ...**

**బెజ్జంకి, మార్చి 21(మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల వ్యవసాయ మార్కెట్లో పిఏసిఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మానకొండూర్ శాసనసభ్యులు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చేతిలో మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు మొక్క జొన్న పండించిన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్నలు 2400,సన్ ఫ్లవర్ 7721ధరకీమీ యొక్క ధాన్యాన్ని అమ్ముకొని ,ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, దళారులకు తక్కువ ధరకు అమ్ముకొని మోసపోవద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బోయిని ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ ఫారెస్ట్రీ డే సందర్భంగా కల్పక వనంలో మొక్కలు నాటిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వినాయక్

**-మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్...**

**గజ్వేల్ మార్చ్ 21 మన వార్త ప్రతినిధి** ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకొని గజ్వేల్ లోని కల్పకవనం పార్కులో శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన



ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వినాయక్ వాసవి క్లబ్ సభ్యులు వివిధ సామాజిక కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు అడవుల శాతం పెరిగినప్పుడే భావితరాలకు స్వచ్ఛమైన గాలి నీరు అందుతాయని పేర్కొన్నారు కల్పకవనం వంటి ప్రాంతాలలో పచ్చదనంతో నింపడంలో స్వచ్ఛంద సంస్థల కృషి అభినందనీయమని కొనియాడారు , అనంతరం వాసవి క్లబ్ జోన్ చైర్మన్, నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్, మాట్లాడుతూ, సామాజిక బాధ్యతలు భాగంగా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు, కేవలం మొక్కలు నాటడమే కాకుండా వాటిని పరిరక్షించే బాధ్యత అందరూ తీసుకోవాలని, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమంలో మమ్మల్ని భాగస్వామ్యం చేసిన అటవీశాఖ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ ఆఫీసర్స్ పవన్ కుమార్, అర్జున్ మల్లేశం రాజు స్వామి కిషోర్, అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షులు గంగిశెట్టి వెంకటేశం , కాశీనాథ్, కైలాస ప్రశాంత్ గంగ రమేష్ తేరాల రాజు మల్యాల భద్రయ్య ఉప్పల చంద్రశేఖర్, రమేష్ , నితీష్, ఉప్పల చంద్రశేఖర్, గందే సంతోష్, వనిత క్లబ్ అధ్యక్షురాలు గంగిశెట్టి నాగమణి, జగ్గయ్యగారి లత, సిద్ధి నాగశ్రీ, తేరాల రాజ్యలక్ష్మి, అటవీ శాఖ సిబ్బంది, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పేదవారి ఆకలి తీర్చడంలో రంజాన్ పున్యాన్ని చాటింది...

**-నీతి,నిజాయితీ, క్రమశిక్షణ ఆధ్యాత్మిక మార్గాన్ని ఏడాదంతా కొనసాగించాలి...**

**-ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆధ్యాత్మిక గురువులు మౌలానా షేక్ ముజాహిద్....**

**మధిర, మార్చి 21( మన వార్త ):** రంజాన్ మాసంలో పాటించిన నీతి,నిజాయితీ, క్రమశిక్షణ ఆధ్యాత్మిక మార్గాన్ని



ఏడాదంతా కొనసాగిస్తే ఉన్నత పౌరులుగా ఎదగొచ్చు అని తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆధ్యాత్మిక గురువులు మౌలానా షేక్ ముజాహిద్ అన్నారు. శనివారం రంజాన్ పండుగ సందర్భంగా మధిర పట్టణంలో ఆధ్యాత్మిక పరిమళాలు వెరిజల్లుతూ రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) వేడుకలను అల్లాహ్ నామస్మరణతో ముస్లిం సోదరులు పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మధిర ఈద్గా వద్దకు వందలాది మంది ముస్లిములు చేరి సామూహిక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం జరిగిన ధార్మిక సందేశంలో గురువులు మౌలానా షేక్ ముజాహిద్ రంజాన్ సందేశాన్ని బోధించారు. రంజాన్ పండుగ సమానత్వానికి,మానవత్వానికి, నిలువుటద్దమని ముజాహిద్ తెలిపారు. సోదరులు నెలరోజుల పాటు కఠినమైన ఉపవాస దీక్షలు చేపట్టి,క్రమశిక్షణతో కూడిన జీవనాన్ని గడపడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ముఖ్యంగా జకాత్ వంటి దానధర్మాల ద్వారా పేదవారి ఆకలి తీర్చడం రంజాన్ పౌనఃపున్యాన్ని ఈ మాసం చాటిందన్నారు. పౌరులు నీతి, నిజాయితీ క్రమశిక్షణతొ కూడిన జీవనాన్ని ఎంచుకోవాలి అన్నారు. మనిషి మంచి ప్రవర్తన సమాజంలో గౌరవాన్ని పెంచుతుందని వివరించారు. అలాగే సమాజంలో వెనుకబడిన వర్గాలను ఆదుకోవడానికి తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం ఈ మాసంలో లక్షలాది రూపాయలు వెచ్చించి జాకత్ వంటి నియమాలను పాటిస్తూ వేలాది తోఫా కిట్లను కుల మతాలకు అతీతంగా అందించిందని తెలిపారు. సమాజంలో శాంతి కోసం మనం చేసే పవిత్ర ప్రార్థనలు దోహదపడాలని సోదరులకు వివరించారు.

# ధ్వజస్తంభ మహోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం...

**-అనంతారం గ్రామంలో 23 నుంచి 27 వరకు వైభవంగా నిర్వహణ...**



**ఇల్లంతకుంట, మార్చి 21 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో ఈ నెల 23 నుంచి 27 వరకు నిర్వహించనున్న ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాల సందర్భంగా గ్రామ సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం ఆధ్వర్యంలో మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చల్ల నారాయణ,దేవాలయ వేద పండితులు మురళి మోహన చార్యులు,గ్రామ ప్రజలు కలిసి శనివారం కరీంనగర్‌లోని ఎల్ఎండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను కలసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వొల్లాల రాములు,బిజుగు అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి మార్గదర్శకత్వంలో జయంత్ నాట్యప్రతిభ వికాసం



**భద్రాచలం, మార్చి 21. (మన వార్త ప్రతినిధి ).**నేటి ఆధునిక యుగంలో పిల్లలకు కేవలం పాఠ్యపుస్తకాల విద్యనే కాకుండా, భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడం అత్యంత అవసరంగా మారింది. ఈ దిశగా భద్రాచలానికి చెందిన తల్లి జ్యోతి తన కుటుంబంలోనే ఒక మంచి ఆదర్శంగా నిలుస్తోంది. ఆమె తన రెండో కుమారుడు జయంత్‌కు విద్యాభ్యాసంతో పాటు సాంప్రదాయ కళలపై శ్రద్ధ పెంచుతూ సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి మార్గం సుగమం చేస్తోంది. చిన్న వయసులోనే జయంత్ భారతనాట్యంపై ఆసక్తి పెంపొందించుకొని, తక్కువ కాలంలోనే మంచి ప్రావీణ్యం సంపాదిస్తుండటం విశేషం. ఇటీవల బంధుమిత్రుల సమక్షంలో నిర్వహించిన నాట్య ప్రదర్శనలో జయంత్ తన ప్రతిభను చాటుకున్నాడు. అతని హావభావాలు, లయబద్ధమైన అడుగులు, అభినయ నైపుణ్యం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ప్రతి కదలికలోనూ అతని శ్రద్ధ, సాధన స్పష్టంగా కనిపించడంతో అందరూ ప్రశంసల వర్షం కురిపించారు. స్థానిక సేవా సమితి ఆధ్వర్యంలో దేవాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జయంత్ మరోసారి తన నాట్య ప్రతిభను ప్రదర్శించాడు. కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు, స్థానికులు, బంధువులు తక్కువకాలంలోనే నైపుణ్యంతో భారతనాట్యం ప్రదర్శించడము అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో జయంత్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తల్లి జ్యోతి మార్గదర్శకత్వంలో జయంత్ విద్యలోనూ, కళలలోనూ సమాన ప్రాధాన్యం కల్పించుకుంటూ ముందుకు సాగుతున్నాడు. పిల్లలలో సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించడం ఎంత ముఖ్యమో ఈ కుటుంబం ద్వారా స్పష్టమవుతోంది. యువతలో సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించడం ప్రతి తల్లిదండ్రి బాధ్యత. జయంత్ తండ్రి శ్రీనివాస్ భద్రాచల రామాలయ ఉద్యోగి. ఆధునిక విద్యతో పాటు సాంప్రదాయ కళలను అలవరచుకోవడం ద్వారా పిల్లలు సమగ్ర అభివృద్ధి సాధించగలరనే భావన ఈ సందర్భంలో మరింత బలపడింది.

# రంజాన్ వేడుకల్లో ప్రభుత్వ విప్...



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 21** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట , ఆలేరు పట్టణాలలో నిర్వహించిన రంజాన్ పర్వదిన వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఆయన ప్రార్థనలు నిర్వహించి , వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ సమాజంలో సౌభ్రాతృత్వం , ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ , అన్ని మతాల ప్రజలు కలిసి శాంతి , సామ రస్యంతో జీవించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో స్థానిక ప్రజా ప్రతి నిధులు , మతపెద్దలు , పార్టీ నాయకులు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# 32 వ. ఉమామహేశ్వర కళ్యాణ మహోత్సవం



**-విశ్వబ్రాహ్మణ మనుమయసంఘు ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం....**

**మన వార్తా ప్రతినిధి గంభీరావుపేట మండలం మార్చి 21** గంభీరావుపేట మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ మనుమయసంఘం ఆధ్వర్యంలో శ్రీ ఉమామహేశ్వర కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు సుమారు 1994 నుండి కళ్యాణ మహోత్సవం ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు జరుపుకుంటారు కళ్యాణం అనంతరం కుంకుమ పూజ అన్నదాన కార్యక్రమం జరిపించారు ఈ కార్యక్రమంలో మనుమయసంఘం ఉపాధ్యక్షులు సిహెచ్ అంజయ్య చారి కోశాధికారి మిట్టపల్లి శ్రీనివాస్ కార్యదర్శి మిట్టపల్లి ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి బాలరాజు సంఘ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ సంతోష నవీన్ కుమార్...



**చిన్న శంకరంపేట మార్చి 21( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం రుద్రారం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ ఆకుల సంతోష నవీన్ కుమార్ ప్రారంభించారు, ఈ సందర్భంగా సర్పంచ్ సంతోష నవీన్ కుమార్, ఉపసర్పంచ్ నర్సింలు తో పాటు గ్రామస్తులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 10 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగిందని దీంతో సిసి రోడ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు, గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని వారు అన్నారు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 10 లక్షల రూపాయల నిధులు మంజూరి కోసం కృషి చేసిన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ కు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోష నవీన్ కుమార్, ఉపసర్పంచ్ నర్సింలు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు కాలువలను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 21** జలయజ్ఞంలో భాగంగా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మొదలు పెట్టిన కాలువలు మళ్ళీ కాంగ్రెస్ హయంలోనే పూర్తయ్యాయని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బస్వాపురం ప్రాజెక్టు నుంచి కాలువల నిర్మాణం ద్వారా వైయస్ రాజశేఖర్ రెడ్డి హయంలోనే ప్రారంభ మయ్యాయని , ప్రభుత్వం మారడంతో గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. ఈ కాల్వను గత ప్రభుత్వం పట్టించుకోక పోవడం వల్లనే కాలువల ద్వారా చెరువులకు నీరు అందలేదని అన్నారు. బస్వాపురం ప్రాజెక్టులో ఇంకా పూర్తిస్థాయి లో నీళ్లు నింపలేదనీ ముంపు గ్రామం బి.ఎన్ తిమ్మాపురం లో ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఇంకా కొంత మందికి నష్ట పరిహారం అందలేదని , మరో 50 కోట్లు నిధులు విడుదల చేస్తే బి.ఎన్ తిమ్మాపూర్ గ్రామం ఖాళీ అయ్యి నీళ్లు నింపడానికి అనువుగా ఉంటుందన్నారు. ప్రస్తుతం బస్వాపురం ప్రాజెక్టు 0.7 టీఎంసీల నీరు నిల్వ సామర్థ్యం ఉ ందన్నారు. భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి వద్ద కూడా రోడ్డును కటింగ్ చేసి కాల్వ ద్వారా నీరు వెళ్లేలా చేసే కార్యక్రమం చేయబోతున్నట్లు తెలిపారు. మరో పైపు హైలెవల్ కాలువ నిర్మాణం ద్వారా వడపర్తి కత్వాకు నీరు వచ్చేలా భూ సేకరణ మొదలైందని , మరో 6 నుంచి 7 కోట్ల విలువ చేసే భూ సేకరణ పూర్తి అయితే హైలెవల్ కాలువ పూర్తి అయి..వడపర్తి నుంచి బీబీ నగర్ చెరువుకు నీరు అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు...

**ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు**

**చిన్న శంకరంపేట మార్చి 21 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల వ్యాప్తంగా రంజాన్ పండుగ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు, చిన్న శంకరంపేట మండలం రుద్రారం గ్రామ శివారులోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు చిన్న పెద్ద తేడా లేకుండా అందరు కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు, 30 రోజుల పాటు కటోర ఉపవాస దీక్షలు నిర్వహించి, శుక్రవారం నెలవంక కనబడడంతో నేడు ముస్లిం పెద్దల ఆదేశాల మేరకు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు, మతసామరస్యానికి ప్రతిగా రంజాన్ పండుగను కొలుస్తామని అల్లా దయవల్ల అందరూ బాగుండాలని వారు ప్రార్థనలు చేసినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సోదరభావానికి ప్రతీకగా రంజాన్ వేడుకలు...

**-జాతీయ జెండా రంగుల్లా ఐక్యతతో ఉండాలని ముస్లిం సోదరుల ఆకాంక్ష...**

**ఇల్లంతకుంట, మార్చి 21 (మన వార్త ప్రతినిధి):**జాతీయ జెండాలో రంగులు ఏకత్వంతో కలిసినట్లే సమాజంలోని ప్రతి వర్గం ప్రజలు కూడా కలిసి మెలసి ఉండాలని అల్లాహ్‌ను ప్రార్థించినట్లు ముస్లిం సోదరులు తెలిపారు.నెల రోజులపాటు ఉపవాస దీక్షలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తూ ప్రతి రోజు రాత్రి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.నిన్న నెలవంక దర్శనమిచ్చిన నేపథ్యంలో శనివారం ఈదుల్ ఫితర్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఉపవాసాలు నిర్వహించిన ముస్లిం సోదరులకు ఇతర మతాలకు చెందిన ప్రజలు అందించిన సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి తమకు అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.ఇదే స్ఫూర్తితో సమాజంలో సోదరభావం,ఐక్యత కొనసాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మండల నూర్ భాష సంఘం అధ్యక్షుడు మహమ్మద్ సలావుద్దీన్,మౌల్వీ మున్షాద్ అలీ,గ్రామ అధ్యక్షుడు మహమ్మద్ మహేమూద్,అధ్యక్షుడు హైమద్ హుస్సేన్,అమీరోద్దీన్,అలివెుద్దీన్, యూసుఫ్,సమీర్,ఇబ్రాహీం,శంశోదిన్,పాషా,నాసిర్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు ఎస్ఐ లక్పతి,ఏఎస్ఐ,కానిస్టేబుల్‌లు ముస్లిం సోదరులను కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## సిరికొండలో ఈద్ శుభాకాంక్షలు వెల్లువ సోదరభావానికి ప్రతీకగా రంజాన్

**-(ఎంఆర్పిఎస్) మండల అధ్యక్షులు మొట్టల దీపక్...**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (మన వార్త) మార్చ్ 21** పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా జరుపుకునే ఈద్-ఉల్-ఫితర్ పండుగను పురస్కరించుకుని సిరికొండ మండలంలోని ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఎంఆర్పిఎస్ (ఎంఆర్పిఎస్) మండల అధ్యక్షుడు మొట్టల దీపక్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ క్రమశిక్షణ, దానగుణం, భక్తి భావాలకు ప్రతీక అని పేర్కొన్నారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టి సమాజ శ్రేయస్సు కోసం ప్రార్థించే ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు నింపాలని ఆకాంక్షించారు.కులమతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసిమెలిసి జీవిస్తూ గంగా-జమునా తెహజీబ్ సంస్కృతిని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈద్ పర్వదినం మండల ప్రజల మధ్య సోదరభావాన్ని మరింత బలోపేతం చేయాలని ఆశిస్తూ ముస్లిం సోదరులకు మరోసారి ఈద్ ముబారక్ తెలిపారు.



## 9 రోజుల అనంతరం తెరచిన ఇందల్వాయి రైల్వే గేట్ ప్రయాణికులకు ఊరట

**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం(మన వార్త) మార్చ్ 21** రైల్వే ట్రాక్ మరమ్మతుల కారణంగా తొమ్మిది రోజులుగా మూసివేయబడిన ఇందల్వాయి రైల్వే గేట్ శనివారం మధ్యాహ్నం తిరిగి తెరుచుకుంది. ఈ విషయాన్ని సీనియర్ సెక్షన్ ఇంజినీర్ రవి నాగ శంకర్ తెలిపారు.గత తొమ్మిది రోజులుగా ధర్పల్లి, సిరికొండ, భీమ్గల్ మండలాల నుంచి జిల్లా కేంద్రానికి ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మార్గం మూసివేతతో ప్రయాణాలు కష్టసాధ్యంగా మారాయి.అయితే, రైల్వే ట్రాక్ మరమ్మతు పనులు పూర్తి కావడంతో శనివారం గేటును తిరిగి ప్రారంభించారు. దీంతో స్థానిక ప్రజలు మరియు ప్రయాణికులు ఊరట వ్యక్తం చేస్తున్నారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకులకు భరోసాను అందించి,పార్టీ బలోపేతంకై కృషి: కుంజ సూర్య

**వెంకటాపూర్ రామప్ప మార్చ్ 21 మన వార్త ప్రతినిధి** వెంకటాపూర్(రామప్ప)మండలంలోని రామానుజాపూర్ గ్రామంలో ఇటీవల పాముకాటుకు గురై,ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు-మందోట.నరేష్ ని పరామర్శించి,ఆర్థికసాయం అందచేసారు.అలాగే,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు-పసునూరి.రవి కుమార్తె వివాహం ఇటీవల జరుగగా,,వారి కూతురు-అల్లుడు ను కలిసి ఇద్దరికి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి-కుంజా.సూర్య వారితోపాటు తెలంగాణా పంచాయితీరాజ్ రాష్ట్ర డైరెక్టర్-బైరెడ్డి.భగవాన్ రెడ్డి,ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్-నల్లెల.భరత్ కుమార్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు-మారం.సుమన్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు-కట్టెకోళ్ల.వెంకటేష్ యాదవ్,ములుగు మండల యూత్ ఉపాధ్యక్షులు-కాసర్ల.రాజు,యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్-బండి.మధు,యూత్‌నాయకులు/కన్నెబోయిన.తిరుపతి(మొండన్న),మేకల.రాజేష్,నాంపల్లి.సుమన్,పైడిమల్ల సందీప్,మాజీ ప్రజాప్రతినిధులు,సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,మండల నాయకులు,జిల్లా నాయకులు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.



## రంజాన్ వేళ రావుట్లలో ఐక్యతకు నిదర్శనం మసీదు వద్ద విద్యుత్ సౌకర్యాల ఏర్పాటు

**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (మన వార్త) మార్చ్ 21** సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు అవసరమైన సౌకర్యాలు కల్పించారు. గ్రామ మసీదు వద్ద రెండు కరెంట్ పోల్స్ మరియు రెండు 200 వాట్స్ లైట్లు ఏర్పాటు చేసి సౌకర్యాలను మెరుగుపరిచారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రావుట్ల గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు లింగం, బాబు, సతీష్, దాస్ మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు. గ్రామంలో సామరస్య వాతావరణాన్ని ప్రతిబింబించే ఈ కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు.



# రాళ్ల వానలు పడొద్దని ముడుపు కట్టిన రైతులు...

**ఎల్లారెడ్డి పేట మార్చి 21 : (మన వార్తా ప్రతినిధి )**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని రావి చెట్టు హనుమండ్ల ఆలయంలో ఇవాళ ముడుపును రైతు చర్చ మండలి అధ్యక్షులు గుండం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి కట్టారు.. పండించిన వరి పంటలపై రాళ్లవానలు, అకాల వర్షాలు పడకుండా మొక్కి ముడుపును కట్టడం జరిగిందని పేర్కొన్నారు.. ప్రతి ఏటా ముడుపును కట్టడం జరుగుతుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ రాచర్ల హనుమాన్ల శర్మ సర్పంచ్ ఎలగందుల నరసయ్య, ఉపసర్పంచ్ బందారపు బాల్రెడ్డి రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



**రాయపోల్ మార్చి 20 మన వార్త:**రంజాన్ పర్వదినం పురస్కరించుకుని ముస్లిం సోదరులు అంగరంగ వైభవంగా రాయపోల్ మండల పరిధిలోని పలు గ్రామాలలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంజాన్ పండుగ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు మజీద్ లు, ఈద్గా మైదానంలో ఉదయం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సేవతాత్పరకు,మత సామరస్యానికి రంజాన్ ప్రతీకగా నిలుస్తుంది. సోమవారం రాయపోల్ మండలంలోని మంతూరు, రాంసాగర్, సయ్యద్ నగర్, రాయపోల్ తదితర గ్రామాల్లో రంజాన్ పండుగను సంబరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు పిల్లలు, పెద్దలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.భారత దేశ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాహ్ కోరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ గొప్ప మాసంలో కఠోర ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక. ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద గొప్ప పండుగల్లో రంజాన్. చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్. ఈ పవిత్ర మాసం దీక్షలు , ప్రేమ, దయ సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుంది. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది. అల్లా దయతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ముస్లింలు ప్రార్థిస్తారు. కుల మతాలకతీతంగా ఒకరి పండుగలను మరొకరు సోదర భావంతో కలిసిమెలిసి జరుపుకునే సంస్కృతి మన తెలంగాణది. ముస్లిం సోదరులు చేసే ప్రార్థనలు సఫలం కావాలని, అల్లా దీవెనలతో రాష్ట్ర ప్రజలకు సకల శుభాలు కలగాలని వారు ఆకాంక్షిస్తారు.మండల పరిధిలోని మంతూర్ గ్రామంలో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ పర్వేజ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ నెల ముస్లిం సోదరులకే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక విలువలను గుర్తు చేసే పవిత్ర కాలమని పేర్కొన్నారు. ఉపవాస దీక్ష ద్వారా సహనం, నియమం, దైవభక్తి వంటి గొప్ప లక్షణాలు పెంపొందుతాయని అన్నారు.ఈ పవిత్ర మాసం సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం మరింత బలపడేలా చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామంలోని ప్రతి కుటుంబంలో ఆనందం, సుఖసంతోషాలు నెలకొనాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని అల్లాహ్ కృప ఉండాలని ప్రార్థించారు.అలాగే పేదలకు సహాయం చేయడం, అవసరమైన వారికి తోడ్పాటు అందించడం రంజాన్ సందేశమని, అందరూ ప్రేమాభిమానాలతో కలిసిమెలిసి జీవించాలని సర్పంచ్ పర్వేజ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి రంజాన్ ప్రతీక

**- ఎమ్మెల్యే: కవ్వంపల్లి సత్యనారాయణ...**

**శంకరపట్నం/మానకొండూర్:మార్చి21(మన వార్త ప్రతినిధి)**ముస్లింలు పవిత్ర మాసంలో జరుపుకునే రంజాన్ పండుగ లౌకికవాదానికి,మత సామరస్యానికి ప్రతీక అని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.శనివారం ఈద్-ఉల్ -ఫితర్ రంజాన్ సందర్భంగా ఆయన మానకొండూర్ మండల కేంద్రంలో ముస్లిం సోదరులను కలిసి అలయ్ బలయ్ తీసుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ,,మత సామరస్యంతోనే హిందు,ముస్లింలలో పరస్పర శాంతి,సహనం,సౌభ్రాతృత్వం,ప్రేమాభిమానాలను వెల్లివిరుస్తాయన్నారు.ఇందుకు రంజాన్ పండుగ దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు క్రమశిక్షణతో చేసే ప్రార్థనలు,దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు.ఈ పండుగ ప్రతి ఇంటా ఆనందోత్సాహాలు వెల్లివిరియాలని,అల్లాహ్ కరుణా కటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలతో వర్ధిల్లాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి,మైనార్టీ నాయకులు ఇర్ఫాన్,తాజ్, మహమూద్,ఆసిఫ్,ముఖిద్, జావిద్,అఫ్జల్,అంకూస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుపు ప్రేమ్ కుమార్,తాళ్లపల్లి నరేష్,కోంద్ర సురేష్,కె శంకర్,ఓదెలు యాదవ్,తిరుమల్ రెడ్డి,బుర్ర శ్రీధర్,రేమిడి శ్రీనివాస్ రెడ్డి,ఆర్ తిరుపతి,కానిగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ముస్లీం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన-కుంజా సూర్య

**ములుగు జిల్లా మార్చ్21 మన వార్త ప్రతినిధి** విందులో పాల్గొని ముస్లీం సోదరుల ఆతిథ్యాన్ని స్వీకరించారు ములుగు మున్సిపాలిటీలోని 16 వ వార్డు కౌన్సిలర్ కుతుబుద్దీన్ ఇంటివద్ద రంజాన్ వేడుకలు జరుపగా,,వారి ఆతిథ్యాన్ని స్వీకరించి,ఆ వేడుకల్లో పాల్గొని వారి కుటుంబసభ్యులతో కలిసి విందులో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి-కుంజా.సూర్య ఈ కార్యక్రమంలో భాగంగాములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్-నల్లెల.భరత్ కుమార్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు-మారం.సుమన్ రెడ్డి,ములుగు మండల యూత్ ఉపాధ్యక్షులు-కాసర్ల.రాజు,యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్-బండి.మధు,యూత్ నాయకు లు /కన్నెబోయిన.తిరుపతి(మొండన్న),మేకల.రాజేష్,నాంపల్లి.సుమన్,పైడిమల్ల సందీప్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.



## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**గజ్వేల్ మార్చ్ 21 మన వార్త ప్రతినిధి** రైతు సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు , శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ లో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో మొక్కజొన్న శనిగలు పొద్దు తిరుగుడు పంట కొనుగోలు కేంద్రాలను గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, రైతు సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉండదని, త్వరలోనే రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరుగుతుందని సన్నవడ్లకు బోనస్ ఇస్తూ రైతులకు అన్ని విధాల అండగా ఉంటుందని, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించే కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ నరేందర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, డైరెక్టర్లు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## స్కూటీ దొంగను పట్టుకున్న జహీరాబాద్ పోలీసులు



**జహీరాబాద్, మార్చి 21 (మన వార్త):** మూడు రోజుల క్రితం దొంగతనానికి గురైన స్కూటీని స్వాధీన చేసుకుని, స్కూటీ దొంగను అదుపులోకి తీసుకున్నట్లు జహీరాబాద్ పట్టణ ఎస్ఐ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం నడిమిదొడ్డి వినోద్ (22) తండ్రి మారుతీ నివాసం బాబు మోహన్ ఈ నెల తేది 17 సాయంత్రం జహీరాబాద్ బస్టాండ్ పక్కన టిఎస్ 15 ఎ 9672 గల తన స్కూటీ నీ నిలిపి, స్కూటీ తాళం దానికే ఉంచి, అతని ఫోన్ పోయిందని జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ లోకి వెళ్లి పిర్యాదు చేసి వచ్చాడు. తిరిగి వచ్చి చూసే సరికి స్కూటీ కనిపించలేదు, ఇట్టి విషయాన్ని ఈ నెల 19 న పోలీసులకు పిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందిన వెంటనే జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్, క్రైమ్ సిబ్బందిని అలెర్ట్ చేసి, ఘటనా స్థలంలోని సిసిటివి దృశ్యాలను పరిశీలించి, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నిందితుడి కదలికలను గమనించారు. తేది 21 శనివారం ఉదయం సుమారు 10 గంటలకు పాత ఆర్టీవో చెక్ పోస్ట్ వద్ద అనుమానాస్పదంగా స్కూటీ నడుపుతున్న నిందితుడిని అదుపులోకి తీసుకోని విచారించారు. నిందితుడు ఏర్పుల శ్రీనివాస్ (24) తండ్రి ఇస్మాయిల్ నివాసం సత్వార్ గ్రామం అను యువకుడు స్కూటీ నీ దొంగిలించినట్లు తెలిసింది. కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ వినయ కుమార్, ప్రజలు తమ వాహనాలను పార్క్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, వాహనాలకు తప్పనిసరిగా డబుల్ లాక్ లేదా అలారం సిస్టమ్ అమర్చుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

## నాణ్యత లేని ఇళ్లు నిద్రలేనిరాత్రులు :పోతుగల్ కాలనీ కష్టాలు



**రాజన్న సిరిసిల్ల ఆర్సి ఇంచార్జ్ వార్త మార్చ్ 21**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని కెసిఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో నిర్మించిన ఈ ఇళ్లు నాణ్యత లోపాలతో ఉన్నాయని,వర్షాకాలం వస్తే ఇళ్లలోకి నీరు చేరి జీవనం దుర్భరంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ట్యాంక్ నీరు నిల్వ ఉండడం,వర్షపు నీరు ఇళ్లలోకి చేరడం వల్ల బియ్యం,పప్పులు తదితర నిత్యావసర వస్తువులు తడిసి నష్టపోతున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు.వర్షం పేరుకే భయంతో రోజులు గడుపుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాలనీ పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని చిన్నపాటి కార్యక్రమాలు,బతుకమ్మ వేడుకలు,కాలనీ వాసుల అవసరాలకు ఉపయోగించుకుంటున్నామని పేర్కొన్నారు.గతంలో అదే స్థలాన్ని కాలనీ వాసుల వినియోగానికి ఉంచుతామని అప్పటి సర్పంచ్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు.అయితే ప్రస్తుతం ఆ స్థలంలో 'వివో భవనాలు' నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నారని,ఇది తమకు అన్యాయమని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ కార్యాలయాల పేరిట ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు ఒత్తిడి తెస్తున్నారని,అధికారుల మాటలతో భయాందోళనకు గురవుతున్నామని మహిళలు తెలిపారు.ఇప్పటికే ఇళ్ల సమస్యలతో సతమతమవుతున్న తమకు,అందుబాటులో ఉన్న ఖాళీ ప్రదేశాన్ని కూడా దూరం చేయడం తగదని అంటున్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నాణ్యతపై సమగ్ర పరిశీలన చేసి సమస్యలను పరిష్కరించాలని,అలాగే ఖాళీ స్థలాన్ని కాలనీ వాసుల అవసరాలకు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## దోచుకొని దాచుకునేందుకే బడ్జెట్...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 21** నిన్నటి రోజున రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశం పైన శనివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బిసి , ఎస్సీ , మైనార్టీ నాయకులు పాల్గొని మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చి ఆరు గ్యారెంటీలకు కానీ బీసీ , ఎస్సీలకు ప్రత్యేక సబ్ ప్లాన్లు ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చి నేటి వరకు ఒక్క రూపాయి నిధులు విడుదల చేయలేదని , అధికారంలోకి రావడానికి మాత్రమే అనేక తప్పుడు హామీలు ఇచ్చారని, ఇంకా కూడా ఇస్తున్నారని విమర్శించారు. ప్రతి కుల వృత్తులకు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రత్యేకంగా నిధులను కేటాయించే వారనీ , నేడు ఏ ఒక్క సామాజిక వర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించక పోవడం చాలా బాధాకరం అని , గొర్రెల పెంపకం దారులకు , చేపల పెంపకం దారులకు 2 లక్షల రూపాయల నిధులు ఇస్తానని , దళిత బంధు ప్రతి ఒక్క దళితులకు 12 లక్షలు, బీసీ బంధు ప్రతి ఒక్కరికి ఇస్తానని , రైతుబంధు ప్రతి మూడు సంవత్సరాల కోకసారి ఇస్తానని , పెన్షన్లు 4000 ఇస్తానని , మహిళలకు 2500 , ప్రతి ఆడపిల్ల పెళ్ళికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం...ఇలా అనేక మాయమాటలు చెప్పి నిన్నటి బడ్జెట్లో ఏ ఒక్క పథకానికి ప్రత్యేక నిధులు పొందుపరచ నందుకు రానున్న రోజులలో ప్రజల కోసం బిఆర్ఎస్ పార్టీ తరపున అనేక పోరాటాలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ , మాజీ మున్సిపల్ చైర్మన్ , మాజీ జెడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య , మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీ నారాయణ గౌడ్ , బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ , బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ నాయకులు ఇట్టబోయిన గోపాల్ , కౌన్సిలర్లు నాకోటి నగేష్ , చీమల రాజు , ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నర్సింగరావు నాయకులు తాడూరి బిక్షపతి , ఇక్బాల్ చౌదరి , కాజం , అంజద్ , సూరిపంగా సుభాష్ , గుజ్జ పవన్ , డొప్ప వెంకటేష్ , బచ్చు వెంకటేష్ , సైదులు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న డిసిసి అధ్యక్షుడు..



**ఇల్లందకుంట,మార్చి21( మన వార్త ప్రతినిధి):**ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామంలో బలవన్మరణానికి పాల్పడిన కరీంనగర్ పట్టణంలో 2వ టౌన్ లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై చంద్రశేఖర్ పార్థివదేహానికి కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు,చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం,హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ లు పూలమాలలు వేసి నివాళులు అర్పించి,అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఒకే కుటుంబం నుండి తక్కువ వ్యవధిలో భార్య భర్త ఇద్దరు చనిపోవడం చాలా బాధాకరమని,వారి కుటుంబం ధైర్యంగా ఉండాలని అన్నారు. వారికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## తాండ్ర గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తున్న సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి. మార్చ్ 21. మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి మండలంలోని తాండ్ర గ్రామంలో శనివారం రోజు నూతన 2400 మీటర్ల సీసీ రోడ్డు పనులను ఆ గ్రామ సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు అభివృద్ధి పథంలో గ్రామాన్ని అగ్రగామిగా నిలబెట్టాలనే సంకల్పంతో ఆయన తాజాగా భారీ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అన్ని వీధుల్లో రాబోయే రోజుల్లో సీ.సీ. రోడ్లు నిర్మించేలా శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు,గ్రామంలో డ్రైనేజ్, వీధి దీపాలు,పరిశుభ్రత,రోడ్లకుఅధికప్రాధాన్యతనిస్తున్నామన్నారు.మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా గ్రామంలో మురుగునీటి సమస్య లేకుండారవాణా సౌకర్యాలు మెరుగుపరిచేందుకుకృషిచేస్తున్నట్లుఆయనపేర్కొన్నారు.రోడ్డు పనుల నాణ్యతవిషయంలోరాజీపడకుండా త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామ సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి అధికారులను ఆదేశించారు.గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి పౌరుడు బాధ్యతయుతముగా నడుచుకున్నప్పుడే మంచి సమాజ నిర్మాణం జరుగుతుందని తెలిపారు.ఈపనులప్రారంభోత్సవాల్లో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి ఉపసర్పంచు ఎట్టి సరిత విజయ్ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు...

**– ప్రత్యేక ప్రార్థనలు,పరస్పర శుభాకాంక్షలతో సందడి....**

**శంకరపట్నం:మార్చి21(మనవార్త ప్రతినిధి)**పవిత్ర రంజాన్ పండుగ వేడుకలను శనివారం ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. శంకరపట్నం మండలంలోని



మొలంగూర్,కేశవపట్నం,అంబాలపూర్,తాడికల్,కరీంపేట,ఎరడపల్లి,వివిధ గ్రామాలలో ఉదయం ఈద్గాల వద్ద ప్రత్యేక నమాజ్ నిర్వహించి అల్లాహ్ కు ప్రార్థనలు చేశారు.మత పెద్దలు ఈద్గాల వద్ద సామూహిక నమాజ్ లలో దైవం అందించిన దివ్య ఖురాన్ వాక్కులను ఉపదేశించారు.దేవుని కృప పొందడానికి ముస్లింలు ఆచరించాల్సిన నియమాలు వాటి ప్రాధాన్యతను వివరించారు.పవిత్ర రంజాన్ నెల ముగిసిన సందర్భంగా జరుపుకునే ఈద్ పండుగను ముస్లిం సోదరులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ"ఈద్ ముబారక్" అంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.గ్రామాల్లో సామరస్య వాతావరణంలో ఈ వేడుకలు కొనసాగాయి.రంజాన్ పండుగ ద్వారా సోదర భావం పరస్పర గౌరవం పెంపొందుతుందని గ్రామ పెద్దలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాయ గ్రామాల ప్రజా ప్రతినిధులు,మసీద్ కమిటీ అధ్యక్షులు,మైనార్టీ కుల పెద్దలు ముస్లింలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## శిలాఫలకాలే తప్ప, రోడ్డు ఎక్కడ–సిరికొండ బైపాస్‌పై ప్రజల ఆగ్రహం



**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (మన వార్త) మార్చ్ 21** సిరికొండ గ్రామ ప్రజల ఓట్ల కోసం మాత్రమే హామీలు ఇస్తూ, ఎన్నికల తర్వాత వాటిని పూర్తిగా మరిచిపోతున్న నాయకుల వైఖరిపై భారతీయ జనతా పార్టీ తీవ్రంగా స్పందించింది. గ్రామంలో అత్యంత కీలకమైన పోలీస్ స్టేషన్ సమీపం నుంచి కొండూరు వెళ్లే బైపాస్ రోడ్డు గత పది సంవత్సరాలుగా కేవలం హామీలకే పరిమితమైందని విమర్శించింది.నిధులు మంజూరు చేశామని ప్రకటిస్తూ, శిలాఫలకాలు ఏర్పాటు చేసి ప్రారంభోత్సవాలు చేసినప్పటికీ, అసలు పనులు మాత్రం ప్రారంభం కాలేదని ఆరోపించింది. మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఒకసారి ప్రారంభించిన పనికి, ప్రస్తుత ఎమ్మెల్యే భూపతి రెడ్డి మళ్లీ శిలాఫలకం ఏర్పాటు చేయడం ప్రజలను మోసం చేయడమేనని పేర్కొంది.ఇది స్పష్టంగా ఓట్ల కోసం ప్రజలను మోసం చేసే రాజకీయాలే అని బీజేపీ నాయకులు విమర్శించారు.రోడ్డు లేకపోవడంతో సిరికొండ ప్రజలు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వెంటనే బైపాస్ రోడ్డు పనులు ప్రారంభించాలి మంజూరైన నిధుల వివరాలను ప్రజలకు వెల్లడించాలి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి ఈ డిమాండ్లు నెరవేర్చకపోతే, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఆందోళనలు, నిరసనలు చేపడతామని హెచ్చరించింది.

## రంజాన్ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు దుస్తులు,నగదు పంపిణీ



**శంకరపట్నం:మార్చి21(మనవార్త ప్రతినిధి)** శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామ జమ మసీద్ కమిటీ అధ్యక్షులు ఎండి.కాజా మొయినొద్దీన్ రంజాన్ పండుగ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు స్త్రీలకు చీరలు, పురుషులకు నగదు అందజేశారు.

## మృతుల కుటుంబాలకు అండగా నిలిచి ఆర్థిక సాయం చేసిన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్



**కల్వకుర్తి. మార్చి 21. మన వార్త ప్రతినిధి.**కడ్తాల్ మండల కోంగ్రిగాన్ బోర్డ్ తండా గ్రామపంచాయతీ పరిధిలో పెద్దిరెడ్డి చెరువు తండకు చెందిన వడ్త్యావత్ నంద్యా నాయక్ ఆకస్మిక మరణించడంజరిగింది.ఈరోజు నంద్యా నాయక్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడుద్దని ఎప్పుడు ఏలాంటి సహాయం కావాలన్నా అండగా ఉంటానని ధైర్యం చెప్పి తన రాధాకృష్ణ మెమోరియల్ చారి ట్రబుల్ ట్రస్టు ద్వారా ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది.అలాగే కడ్తాల్ మండలఎక్వాయిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఇంద్రనగర్ తండకు చెందిన సభావత్ లక్ష్మి రాత్రి ఆకస్మిక మరణం వారి కుటుంబానికి పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి రాధాకృష్ణ మెమోరియల్ చారి ట్రబుల్ ట్రస్ట్ తరపున తక్షణ సహాయంగా 5000 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.అలాగే ఎక్వాయిపల్లి యువ నాయకుడుమహేష్ యాదవ్ ఐదువేల రూపాయలు సభావత్ లక్ష్మి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈసందర్భంగా మృతుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకున్నా బిఆర్ఎస్ నాయకులు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ తన చారిటబుల్ ట్రస్ట్ నుండి చనిపోయిన సభావత్ లక్ష్మి. వడ్త్యావత్ నంద్యా నాయక్ ఇద్దరి కుటుంబాలకు 10000 వేల రూపాయలు మృతుల కుటుంబా సభ్యులకు ఇవ్వడం జరిగిందని ఎంతో గొప్ప విషయమని వారికి మృతుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీను నాయక్ డైరెక్టర్ వెంకటయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజు నాయక్ నాయకులు మల్లేష్ శ్రీశైలం గోపి బాలు మహేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ యువకులను అభినందిస్తున్నగ్రామ సర్పంచ్ నాగరాజు యాదవ్



**మన వార్త (21మార్చ్ 2026):**వికారాబాద్ జిల్లా, చౌడపూర్ మండలపరిధిలో గల మందిపల్ గ్రామం లో నిర్వహించినటువంటి సీజన్ లీగ్ నెంబర్ 5 క్రికెట్ టోర్నమెంట్ ను పురస్కరించుకొని ఈ క్రికెట్ టోర్నమెంట్లో పాలుపంచుకున్నటువంటి ప్రతి ఒక్క యువకుని ఉద్దేశించి ఆటల వలన యువకులలో ఉదాసీనత ఏర్పడుతుందని అలాగే ఉచ్చుకత ఓపిక ఉండడం వలన యువకుల సామర్థ్యం మేరకు విజయం చేకూరుతుంది అని అలాగే గ్రామం ఒక క్రమమైన పద్ధతిలో మెరుగుపడతుందని అందువల్లనే ప్రతి ఒక్క యువకుడు కూడా ఆటలు ఆడాలని ఈ ఆటల వలన గ్రామంలో సామరస్యత నెలకొంటుందని గ్రామ సర్పంచ్ యువకులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఆటలాతోపాటు విద్యారంగంలోకూడా యువత ముందుడాలని దీనికి గాను తనవంతు సహకారం ఉంటుందని గ్రామ సర్పంచ్ మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ అధికారులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొనడం జరిగింది.

## ఈద్గాల వద్ద ముస్లింలతో ఎమ్మెల్యే అలాయి బలాయి...

**-లౌకిక వాదానికి మత సామరస్యానికి రంజాన్ ప్రతీక...**
**-భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 21** ముస్లింలు పవిత్ర మాసంలోజరుపుకునే రంజాన్ పండుగ లౌకికవాదానికి , మత సామ రస్యానికి ప్రతీక అని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రోజు ఈద్-ఉల్ -ఫితర్ రంజాన్ సందర్భంగా ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ముస్లిం సోదరులను కలిసి అలయ్ బలయ్ తీసుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మత సామ రస్యంతోనే హిందు , ముస్లింలలో పరస్పర శాంతి , సహనం , సౌభ్రాతృత్వం , ప్రేమ అభిమానాలను వెల్లి విరుస్తున్నాయన్నారు. ఇందుకు రంజాన్ పండుగ దోహద పడుతుందని ఆయన పేర్కొన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు క్రమ శిక్షణతో చేసే ప్రార్థనలు , దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఈ పండుగతో ప్రతి ఇంటా ఆనందోత్సాహాలు వెల్లి విరియాలని , అల్లా కరుణా కటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో , సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తీ , మున్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి , వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవమూర్తులకు వెండి తొడుగులు బహుకరణ..



**ఇల్లందకుంట,మార్చి21( మన వార్త ప్రతినిధి):**ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఉత్సవమూర్తులకు 21 లక్షల విలువ గల వెండి తొడుగులు బహుకరించారు.దేవాలయ ఉత్సవమూర్తులకు చేయించిన వెండి తొడుగులు మరియు వివిధ రకాల ఆభరణాలను మొత్తం 35 వస్తువులను కోరెం నర్సింహారెడ్డి జ్ఞాపకార్థం భార్య శ్రీదేవి,హరీష్ ప్రతాప్ రెడ్డి,హిరేన్ ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులు శనివారం అర్చకులు శేషం రామాచార్యులు ఆధ్వర్యంలో మొత్తం 35 రకాల ఆభరణాలు వాటి బరువు 7.64 కిలోలు వెండి వస్తువులు సమర్పించారు. వీటిలో సుమారు రూ ,21 లక్షలు విలువైన వస్తువులను దేవస్థానానికి అప్పగించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ ఇంగిలె రామారావు, ధర్మకర్తలు ఆలయ అర్చకులు, ఈవో కందుల సుధాకర్,సిబ్బంది పాల్గొన్నారు.

## పాడిపశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ..



**ఇల్లందకుంట,మార్చి 21( మన వార్త ప్రతినిధి):**శనివారం ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రేణుకుంట్ల శ్యామల కుమార్ ప్రారంభించారు. సుమారు 235కి పైగా పశువులకు టీకాలు వేశారు.ఈ సందర్భంగా శ్యామల కుమారస్వామి మాట్లాడుతూ, పాడి రైతులు తమ పశు వులకు ఈ టీకాలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. పాడి రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని సర్పంచ్ శ్యామల కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ విజేందర్ రావు, తిరుపతి జే వి ఓ రవీందర్, కనకయ్య ,,ప్రేమ్ కుమార్, గోపాల మిత్రులు కోడం శ్రీనివాస్ తిరుపతి,మహేందర్ మరియు సాయి తేజ,పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ..



**ఇల్లందకుంట,మార్చి21( మన వార్త ప్రతినిధి):**అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల పోస్టర్లను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి అలాగే హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ అన్న కి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. మంత్రులకు శాలువాతో సన్మానం చేసి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మెమెంటోను ఆలయ చైర్మెన్ రామారావు అందజేయడం జరిగింది. శ్రీరామనవమికి కరీంనగర్ ఇన్చార్జి మంత్రి ని ,అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ ను రావాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు కార్యనిర్వహణ అధికారి కందుల సుధాకర్ ధర్మకర్తలు పరమేష్, నారాయణరెడ్డి, రాజేందర్,మల్లేష్, రామ్ రెడ్డి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## భార్య ఆత్మహత్యను జీర్ణించుకోలేక ఎస్సై చంద్రశేఖర్ ఆత్మహత్య...



**ఇల్లందకుంట, మర్చి 21(మన వార్త ప్రతినిధి ):**కరీంనగర్ సిటీ షాక్ అయ్యింది. మొన్నటికి మొన్న 4 రోజుల క్రితం కరీంనగర్ 2వ టౌన్ ఎస్సై చంద్రశేఖర్ భార్య దివ్య ఆత్మహత్య చేసుకున్నారు.శనివారం తెల్లవారుజామున ఇంట్లో ఉరి వేసుకుని ఎస్సై చంద్రశేఖర్ చనిపోయాడు.భార్య దివ్య ఆత్మహత్య తర్వాత.. అత్తగారి ఇంటి దగ్గరే అంత్యక్రియలు నిర్వహించారు. ఆ సందర్భంలో గ్రామస్తులు, బంధువులు ఎస్సై చంద్రశేఖర్ పై దాడికి ప్రయత్నించారు. దివ్య మరణానికి భర్తనే కారణమని ఆరోపించారు. ఆ సందర్భంగా దివ్య తల్లిదండ్రులే అల్లుడు ఎస్సై చంద్రశేఖర్ ను కాపాడారు. అప్పటి నుంచి చంద్రశేఖర్ తీవ్ర మనోవేదనతో ఉన్నాడు.నాలుగు రోజులుగా తీవ్ర మనోవేదనతో ఉన్న ఎస్సై చంద్రశేఖర్ భార్య దివ్య ఐదో రోజు కార్యక్రమానికి అత్తగారి ఊరు అయిన ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామానికి వచ్చాడు. అత్తగారి ఇంట్లోనే కార్యక్రమానికి వచ్చిన ఎస్సై చంద్రశేఖర్ ఓ గదిలోకి వెళ్లి ఎంత సేపటికీ బయటకు రాలేదు. దివ్య పేరంట్స్, బంధువులు గదిలోకి వెళ్లిచూడగా ఉరి వేసుకుని కనిపించాడు.ఆ వెంటనే చంద్రశేఖర్ ను జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు చెప్పారు. భార్య దివ్య ఆత్మహత్య,ఆ తర్వాత జరిగిన పరిణామాలతో మానసికంగా కుంగిపోతున్నాడు చంద్రశేఖర్. భార్య ఆత్మహత్యను జీర్ణించుకోలేకుండా ఉండటం తీవ్ర మానసిక క్షోభతో అత్తగారి ఇంట్లోనే ఉరి వేసుకుని చనిపోయాడు. ఈ విషాదకర సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు..



**జమ్మికుంట, మార్చి 21( మన వార్త ప్రతినిధి):**దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్షల ముగింపు వేడుక రంజాన్ రంజాన్ వేడుకలు జమ్మికుంట లో ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే ముస్లింలు ఈద్గా లకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సర్వం మానవాళి సుఖ సంతోషాలతో ఉండేలా అల్లాను ప్రార్థించినట్లు మత పెద్దలు పేర్కొన్నారు.మతాన్ని ఆచరిస్తూ సన్మార్గంలో ప్రయాణించాలని సూచించారు. పార్టీలకతీతంగా తాజా , మాజీ ప్రజా ప్రతినిధులు రంజాన్ వేడుకల్లో పాల్గొని అలాయి బలాయి తీసుకొని శుభాకంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ తోపాటు పలువురు నాయకులు చరవానిలో ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ముస్లిం సోదరులు ప్రార్థనలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సీఐ రామకృష్ణ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్): వైస్ చైర్మన్ జావిద్,పలువురు కౌన్సులర్లు, నాయకులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ సభ్యులకు ఘన సన్మానం..



**ఇల్లందకుంట, మార్చి21( మన వార్త ప్రతినిధి):**ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలోని శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులను సర్పంచ్ రేణికుంట్ల శ్యామల-కుమార్ ఘనంగా సన్మానించారు. శివరాత్రి సందర్భంగా ఆలయంలో నిర్వహించిన బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించ సుమారు రూ. 75 వేల ఆదాయం నమోదు చేసి భక్తులకు అన్ని వసతులు కల్పించినందుకు కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్యామల-కుమార్ మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రేణికుంట్ల చిన్న రాయుడు, ధర్మకర్తలు గంకిడి తిరుపతిరెడ్డి, బైరెడ్డి రాజిరెడ్డి, బైరెడ్డి కొండల్ రెడ్డి, వేముల సుధాకర్ రెడ్డి, మర్రి వీరారెడ్డి, కుంట రవీందర్ రెడ్డి, సామ శ్రీనివాస రెడ్డి, కొక్కుల దేవేందర్, కంపేట సంతోష్, మురహరి రాజు, గొట్టే రాణి-రాజశేఖర్, జోడు శ్రీనివాస్, గుండరపు స్వామి, బలబత్తుల సురేష్, కట్కూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పండిత్ దీన్ దయాల్ ప్రశిక్షణ అభియాన్ ప్రారంభం..



**జమ్మికుంట, మార్చి 21( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట, ఇల్లంతకుంట మండల సంబంధించిన ముఖ్య కార్యకర్తలు బిఎల్ఓ 2 , పోలింగ్ బూత్ అధ్యక్ష ,కార్యదర్శులతో 24 గంటల (ఒకరోజు) శిక్షణ తరగతులు జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో శనివారం సాయంత్రం నాలుగు గంటలకి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాసు లు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో 210 మంది కార్యకర్తలు శిక్షణకు హాజరై పార్టీ నియమావళి, క్రమశిక్షణ ,దేశభక్తి అనేక అంశాలపై శివరాత్ నిర్వహణ ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి వెంకటరామరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, కార్యక్రమం ప్రబారి పుప్పాల రఘు, ఓబీసీ మోర్చాజిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, ప్రశిక్షణ జిల్లా సహ కన్వీనర్ గుజ్జ శ్రీనివాస్, నరేట్ల ప్రవీణ్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల విజయ గణపతి, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మల్టీ జోన్ - I ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల మార్చి 21 (మన వార్త )**జిల్లాకు విచ్చేసిన మల్టీ జోన్ - I ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డికి జిల్లా పోలీస్ అధికారులు పూల మొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సాయుధ బలగాలచే గౌరవ వందనం స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి,సర్కిల్ వారీగా శాంతి భద్రతల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు భద్రతాభావం కలిగేలా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ అధికారులు,సిబ్బంది చట్టాలపై లోతైన అవగాహన పెంపొందించుకోవాలని, నమోదు అయిన కేసులలో దర్యాప్తు నాణ్యతను మెరుగుపరుస్తూ ప్రజలకు వేగవంతమైన న్యాయం అందేలా పోలీస్ యంత్రాంగం మరింత సమర్థవంతంగా పనిచేయాలని తెలిపారు.అన్ని పోలీస్ స్టేషన్లలో 5s లో బాగంగా రికార్డుల నిర్వహణను సక్రమంగా ఉంచాలని,జిల్లాలో ప్రోయాక్టివ్, విజిబుల్, కమ్యూనిటీ పోలీసింగ్ పై దృష్టి సారించాలని,చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై, గంజాయి వంటి మాదకద్రవ్యాలపై నిఘాను కఠినతరం చేయాలని ఆదేశించారు ఇంటి నుండి బయటకు వెళ్లిన ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరే లక్ష్యంతో చేపట్టిన “అరైవ్ అలైవ్” కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన “ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక”లో భాగంగా అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.ఈసమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు శ్రీనివాస్,నాగేశ్వరరావు వెంకటేష్,వెంకటేశ్వర్లు,రవి, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి,సురేష్,పాల్గొన్నారు

## శ్రీరామనవమి వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు..



**వేములవాడ మార్చి 21 (మన వార్త )**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో జరగబోయే శ్రీరామనవమి ఉత్సవాల ఏర్పాట్లపై ఆలయ అధికారులు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు.శ్రీ పరాభవ నామ సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమి తేది 19-03-2026 గురువారం నుండి చైత్ర శుద్ధ నవమి తేది 27-03-2026 శుక్రవారం వరకు వసంత నవరాత్రోత్సవాలు ఏకాంతంగా నిర్వహించబడనున్నాయి. చైత్ర శుద్ధ నవమి రోజైన 27-03-2026 శుక్రవారం నాడు శ్రీ సీతారాముల కల్యాణోత్సవం ఆలయ పార్కింగ్ స్థలం వద్ద ఏర్పాటు చేసిన శివార్చన వేదికపై అత్యంత వైభవంగా నిర్వహించబడుతుంది. అదే రోజు సాయంత్రం 5 గంటలకు రథోత్సవం నిర్వహించనున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.ఈ ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి శనివారం భీమేశ్వర సదన్ మీటింగ్ హాల్ లో జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.భక్తుల సౌకర్యార్థం ప్రత్యేకంగా క్యూలైన్లు చలివేంద్రాలు, పందిళ్లు త్రాగునీరు, మజ్జిగ పంపిణీ అన్నప్రసాదం పంపిణీ భారీ ప్రవేశ ద్వారాలు (గేట్లు) విద్యుత్ దీపాల అలంకరణ కూలర్లు కళ్యాణ వేదికను రంగురంగుల పూలతో అలంకరణ తో పాటు హెల్త్ క్యాంపులు, ఫైర్ ఇంజిన్ సదుపాయం, ప్రత్యేక బస్సులు, సేవా సమితుల సహకారం, పారిశుభ్రత ఏర్పాట్లు, భద్రత కోసం పోలీసు బందోబస్తు వంటి ఏర్పాట్లు చేపట్టనున్నట్లు సమావేశంలో నిర్ణయించారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎల్. రమాదేవి మాట్లాడుతూ, శ్రీరామనవమి మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుగ్రహంతో పాటు శ్రీ సీతారాముల దివ్య ఆశీస్సులు పొందాలని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో చిన్నారి దుర్మరణం



**– కుటుంబ సభ్యుల రోదనలు....**

**శంకరపట్నం:మార్చి21(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం కేశవపట్నం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో ఓ చిన్నారి దుర్మరణం చెందిన సంఘటన చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం,,కేశవపట్నం అంబేద్కర్ చౌరస్తా ఎదురుగా రహదారి పక్కన గత కొద్ది రోజులుగా శ్రవణ్ కుటుంబ సభ్యులతో ముద్దకమ్మరి వృత్తి చేసుకుంటూ జీవిస్తున్నారు.శనివారం సాయంత్రం రోడ్డు దాటుతున్న అతని చిన్న కూతురు నిత్య(3)ను లారీ ఢీ కొట్టింది.దీంతో ఆ చిన్నారి అక్కడికక్కడే మృతి చెందింది.లారీ డ్రైవర్ ఆపకుండా పరార్ అయ్యాడు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వేములవాడలో మల్టీ జోన్ – 1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి భీమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు




**వేములవాడ మార్చి 21 (మన వార్త )**ప్రముఖ పుణ్యక్షేత్రమైన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ భీమేశ్వర ఆలయంలో మల్టీ జోన్ – 1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ శనివారం రోజున స్వామి వారికి ఐజిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేములవాడ ఆలయానికి మల్టీ జోన్ –1ఐజిపి వచ్చిన సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఆలయ ఈ.ఓ రమాదేవి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఐజిపి పోలీస్ అధికారులతో మాట్లాడుతూడ దక్షిణకాశిగా పేరుగాంచిన వేములవాడకు దేశం నలుమూలల నుండి భక్తులు భారీగా తరలివస్తారని, స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు.భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆలయ పరిసర ప్రాంతాల్లో గస్తీ పెంచాలని సూచించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతూ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,ఆలయ ఈ. ఓ రమాదేవి,వేములవాడ,సిరిసిల్ల,డీఎస్పీలు శ్రీనివాస్, నాగేంద్రచారి,ఇన్స్పెక్టర్ లు,ఆర్.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు..

# మంత్రివర్గ ప్రక్షాళనలో ప్రభుత్వ విప్ ఐలయ్యకు ఛాన్స్ దక్కేనా...?

**–ప్రభుత్వ విప్..టూ మంత్రి..?**

**–యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రత్యేక కథనం..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 21** రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల అనంతరం వచ్చే ఏప్రిల్ నెలలో మంత్రివర్గ ప్రక్షాళన జరుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. మంత్రివర్గ విస్తరణలో ఎవరికి



కొత్తగా చోటు లభిస్తుంది. అనే ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. బీర్ల ఆయిలయ్యకు మంత్రివర్గంలో చోటు లభించే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. ఆలేరు శాసనసభ్యుడిగా , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ గా , యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి గా ఒక్కొక్క రాజకీయ మెట్టు ఎక్కుతున్న బీర్ల ఆయిలయ్య ఎప్పటికప్పుడు తన సమర్ధతను చాటుకుంటూ.. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ దృష్టిలో.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టిలో ఉన్నట్లు సమాచారం. సామాజిక వర్గపరంగా చూసిన బీసీ యాదవ వర్గం నుంచి ఆయనకు అవకాశం అధికంగా వస్తున్నట్లు తెలుస్తుంది. రానున్న రెండున్నర సంవత్సరాలు రాష్ట్ర ప్రభుత్వానికి కీలకమైనవని.. శాసనసభ లోపల వెలుపల విపక్షాలు తమ వాయిస్ ను పెంచుతున్నాయి. విపక్షాల విమర్శలను తిప్పి కొట్టడంలో బీర్ల ఐలయ్య సమర్ధవంతమైన సిద్ధ హస్తులు. మంత్రివర్గంలో ఒక్క విప్ కు అవకాశం ఇస్తే..అది ఒక్క ఐలయ్యకు దక్కనున్నదని కాంగ్రెస్ రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ , పురపాలక సంఘం ఎన్నికలలో ఆయన తనదైన శైలిలో సత్తాను చాటుకున్నారు. మెరుగైన ఎన్నికల వ్యూహ రచనలతో మంచి ఫలితాలను సాధించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో కాంగ్రెస్ కు తిరుగులేదు.. అనే స్థితికి తీసుకువచ్చారు. ప్రజల అభిమానం , వాగ్ధాటి , కాంగ్రెస్ పార్టీలోనూ ప్రభుత్వంలోనూ మంచి పట్టును సాధించిన బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి తథ్యమని కాంగ్రెస్ పార్టీ విశ్లేషకులు రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలోనూ.. సభలు సమావేశాలలోనూ.. ప్రభుత్వ కార్యక్రమాలలోనూ ఆయన నిర్వహించే నిత్య పర్యటనలతో బిజీ బిజీగా గడుపుతూ ప్రతినిత్యం వార్తల్లో వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. తనకు ఏ పదవి లభించిన ఆ పదవికి వన్నె తీసుకురావడం ఆయనకే చెల్లుతుంది. కాంగ్రెస్ కంచు కోటగా యాదాద్రి భువనగిరి జిల్లాను తీర్చిదిద్దుతున్నట్లు బీర్ల ఆయిలయ్యకు చోటు ఖాయమని అధికార పార్టీ నేతలు..ఇతర పార్టీ నేతలు..విశ్లేషకులు భావిస్తున్నారు.

# సర్వాంగ సుందరంగా వేములవాడ పట్టణ అభివృద్ధి

**–రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**

**–నూతన విద్యుత్ స్తంభాల పనులను పరిశీలించిన విప్...**

**వేములవాడ మార్చి21 (మన వార్త )** సర్వాంగ సుందరంగా వేములవాడ పట్టణాన్ని తీర్చి దిద్దుతానని రాష్ట్ర



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..శనివారం వేములవాడ పట్టణంలోని బ్రిడ్జి నుండి ఆలయం వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా, సుమారు 46 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ స్తంభాల పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 సంవత్సరాల వేములవాడ పట్టణ ప్రజల చిరకాల కోరిక రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు.. రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో గతంలో రోడ్డు మధ్యలో ఉన్న పాత విద్యుత్ స్తంభాల అత్యాధునికమైన నూతన స్తంభాలను మంజూరు వేయడం జరుగుతుందని, దీనివల్ల భవిష్యత్తులో విద్యుత్ లైన్ల నిర్వహణ సులభతరం కావడమే కాకుండా పట్టణ సుందరీకరణ పెరుగుతుందని అన్నారు...త్వరితగతిన రోడ్డు వెడల్పు పనులను పూర్తి చేస్తామని తెలిపారు..

## రంజాన్ వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ మార్చి 21 (మన వార్త )**వేములవాడ పట్టణ ఈద్గా వద్ద రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం త్యాగం, సహనం మరియు సమానత్వానికి ప్రతీక అని కొనియాడారు. వేములవాడ ముస్లిం సోదరులు పదేళ్లుగా ఎదురుచూస్తున్న షాదీఖానా నిర్మాణానికి 80 లక్షల రూపాయలు మంజూరు చేశామని, త్వరలోనే నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, కోటి 15 లక్షల కుటుంబాలకు జీవిత బీమాతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం పంపిణీ చేపడుతున్నట్లు వివరించారు. అల్లా ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి....



**వేములవాడ మార్చి 21 (మన వార్త )**వేములవాడ ఈద్గా వద్ద ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ ప్రార్థనలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం tuf కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి ఈద్గా వద్దకు వెళ్లి ముస్లిం సోదరులతో అలైబాలై తీసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి ఈ పవిత్ర రంజాన్ మీకు అల్లా ఆశీర్వాదంతో సంతోషాలను తెచ్చి పెట్టాలని మీ ఇంట్లో సుఖశాంతులు వెల్లి విరియాలని మనసారా కోరుకుంటూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మురుగు కాలువ నీరు పారేది ఎలా..



**జమ్మికుంట, మార్చి 21( మన వార్త ప్రతినిధి):**మురుగు నీటి కాలువ గడ్డి,పిచ్చి మొక్కలు, శిల్టుతో నిండిపోయింది.జమ్మికుంట నుండి హుజూరాబాద్ కు వెళ్ళే ప్రధాన రహదారి ప్రక్కన రైల్వే వంతెన చివరలో మురికి కాలువ చెత్తా చెదారం,గడ్డి తో నిండిపోయింది.దీనితో మురుగు నీరు పారలేని పరిస్థితి నెలకొన్నది.దోమలు వృద్ధి చెందుతున్నాయి.దుర్గంధం వెదజల్లుతుంది.నిత్యం రద్దీగా ఉండే ప్రదేశం కావడంతో ప్రధాన రహదారి ప్రక్కన ఉండటం కాలువకు ఎలాంటి రక్షణ లేకపోవడం తో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు,వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మున్సిపల్ అధికారులు స్పందించి మురికి కాలువలో పేరుకుపోయిన శిల్టు ను,గడ్డిని తొలగించాలని,అలాగే ప్రమాదాలు జరగకుండా రక్షణ ఏర్పాటు చేయాలని ప్రజలు,వాహనదారులు అధికారులను కోరుతున్నారు.

# మజ్జిగతో ఆరోగ్యం వేసవిలో సహజ శీతల పానీయం




**–శరీరాన్ని చల్లగా ఉంచే ఉత్తమ పానీయం...**

**–జీర్ణశక్తికి మేలు చేసే గుణాలు...**

**–డీహైడ్రేషన్ నివారణలో కీలకం...**

**డెస్క్:** వేసవి కాలంలో శరీరాన్ని చల్లగా ఉంచడానికి మజ్జిగ అత్యంత ఉపయోగకరమైన సహజ పానీయం. ఇది తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండటంతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. శరీరంలో నీటి లోపాన్ని తగ్గించి డీహైడ్రేషన్‌ను నివారించడంలో మజ్జిగ కీలక పాత్ర పోషిస్తుంది. మజ్జిగలో ప్రోబయోటిక్స్ సమృద్ధిగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థకు చాలా మేలు జరుగుతుంది. గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. భోజనం తర్వాత ఒక గ్లాస్ మజ్జిగ తాగడం వల్ల జీర్ణక్రియ సులభంగా జరుగుతుంది. వేసవిలో చెమట ఎక్కువగా రావడం వల్ల శరీరంలో ఎలక్ట్రోలైట్స్ తగ్గిపోతాయి. మజ్జిగలో ఉండే పోషకాలు ఈ లోటును భర్తీ చేస్తాయి. శరీరానికి శక్తిని అందించి అలసటను తగ్గిస్తుంది. ముఖ్యంగా బయట పని చేసే వారికి ఇది చాలా ఉపయోగకరం. మజ్జిగలో ఉప్పు, జీలకర్ర పొడి, కరివేపాకు కలిపి తాగితే మరింత ఆరోగ్యకరం. ఇది శరీరాన్ని చల్లగా ఉంచడమే కాకుండా రుచిని కూడా పెంచుతుంది. రోజూ మజ్జిగను ఆహారంలో భాగం చేసుకోవడం ఆరోగ్యానికి మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. అయితే మజ్జిగను అతిగా తీసుకోవడం మంచిది కాదు. రాత్రి సమయంలో తాగడం కొందరికి సమస్యలు కలిగించవచ్చు. కాబట్టి మితంగా తీసుకోవడం మంచిది. మొత్తంగా మజ్జిగ వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడే సహజ పానీయంగా చెప్పవచ్చు.

## పీఎఫ్ ఖాతాదారులకు గుడ్‌న్యూస్ ఇక సేవలన్నీ ఆటోమేటిక్!




**న్యూఢిల్లీ,** పీఎఫ్ ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ప్రవేశపెట్టిన కొత్త ఈపీఎఫ్‌వో 3.0 వ్యవస్థతో సేవలు మరింత సులభతరం కానున్నాయి. ఇక నుంచి పేపర్‌లెస్ విధానం, ఆటోమేషన్‌తో ఎక్కువ ప్రక్రియలు ఆటోమేటిక్‌గా పూర్తవుతాయి.పీఎఫ్, పెన్షన్ సేవలను వేగంగా అందించేందుకు ఈ కొత్త ప్లాట్‌ఫామ్‌ను రూపొందించారు. సభ్యులు ఒకే ప్లాట్‌ఫామ్‌లో తమ ఖాతాలను నిర్వహించుకోవచ్చు. ఫిజికల్ డాక్యుమెంట్ల అవసరం లేకుండా డిజిటల్ విధానంలోనే అన్ని పనులు పూర్తవుతాయి. పెన్షన్‌దారులకు భారీ ఊరట ఈపీఎఫ్‌వో 3.0లో భాగంగా కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థను అమలు చేస్తున్నారు. ఇక నుంచి ఏ షెడ్యూల్డ్ బ్యాంక్ ద్వారా అయినా పెన్షన్ పొందవచ్చు. దీంతో నెలకు 70 లక్షల మందికి పైగా లబ్ధి చేకూరనుంది. ఆలస్యాలు తగ్గి చెల్లింపులు వేగవంతం కానున్నాయి.రూ.5 లక్షల వరకు ఆటో సెటిల్మెంట్ ఇప్పటి వరకు రూ.1 లక్ష వరకు ఉన్న ఆటో సెటిల్మెంట్ పరిమితిని రూ.5 లక్షలకు పెంచారు. అంటే ఈ మొత్తంలో ఉన్న క్లెయిమ్‌లు ఆటోమేటిక్‌గా సెటిల్ అవుతాయి. ఇప్పటికే కోట్లలో క్లెయిమ్‌లు ఈ విధానంలో పరిష్కరించబడినట్లు కేంద్రం వెల్లడించింది.పీఎఫ్ ట్రాన్స్‌ఫర్ ఇక సులువు ఇక ఉద్యోగులు కంపెనీ మార్చినప్పుడు పీఎఫ్ బదిలీకి యజమాని అనుమతి అవసరం లేదు. కేవైసీ పూర్తి అయితే ట్రాన్స్‌ఫర్ ప్రక్రియ ఆటోమేటిక్‌గా పూర్తవుతుంది. దీంతో ఉద్యోగులకు పెద్ద ఊరట లభించింది.మొత్తంగా ఈపీఎఫ్‌వో 3.0 ద్వారా పీఎఫ్ ఖాతాదారులకు వేగం, పారదర్శకత, సౌలభ్యం పెరగనున్నాయి. భవిష్యత్తులో మరిన్ని డిజిటల్ సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

## వాటర్ బాటిళ్ల ధరలు పెరిగాయి



**న్యూఢిల్లీ,**దేశవ్యాప్తంగా సామాన్యులకు మరో షాక్ తగిలింది. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో వాటర్ బాటిళ్ల ధరలు గణనీయంగా పెరిగాయి. నేపథ్యంలో ముడి చమురు ధరలు పెరగడం వల్ల ప్లాస్టిక్ ఉత్పత్తుల ఖర్చులు అధికమయ్యాయి. దీంతో తాగునీటి బాటిళ్ల ధరలను కంపెనీలు 8 నుంచి 11 శాతం వరకు పెంచాయి.ప్రధానంగా  వంటి కంపెనీలు ధరలను సవరించాయి. ఉదాహరణకు 1 లీటర్ బాటిళ్ల 12 ప్యాక్ ధర రూ.216 నుంచి రూ.240కు పెరిగింది. ప్యాకేజింగ్ మెటీరియల్, పాలిమర్, మూతలు, కార్టన్ బాక్స్‌లు వంటి ఖర్చులు పెరగడం వల్ల ధరలు పెంచక తప్పలేదని సంస్థలు వెల్లడించాయి.ప్లాస్టిక్ తయారీలో ఉపయోగించే పాలిమర్ ధరలు ముడి చమురు ధరలపై ఆధారపడి ఉంటాయి. చమురు ధరలు పెరగడంతో పాలిమర్ ధరలు కూడా భారీగా పెరిగాయి. ప్లాస్టిక్ పదార్థాల ధరలు సుమారు 50 శాతం వరకు పెరిగి కిలోకు రూ.170కు చేరాయి. మూతల ధరలు రెండింతలు పెరగడం కూడా ఉత్పత్తి ఖర్చును మరింత పెంచింది.ఇక కేంద్ర ప్రభుత్వం గతంలో జీఎస్టీని తగ్గించినప్పటికీ, ప్రస్తుతం పెరిగిన ముడి సరుకు ఖర్చుల కారణంగా ఆ ప్రయోజనం కనిపించడం లేదు. ప్రీమియం బ్రాండ్ల బాటిళ్ల ధరలు కూడా ఇదే స్థాయిలో పెరిగాయి.దేశంలో భూగర్భ జలాలు కలుషితమవుతుండటంతో తాగునీటి కోసం చాలా మంది బాటిళ్లపై ఆధారపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో ధరలు పెరగడం వినియోగదారులకు భారంగా మారింది. ముఖ్యంగా ఎండాకాలం కావడంతో డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉంది. అంతర్జాతీయ పరిస్థితులు ఇదే విధంగా కొనసాగితే భవిష్యత్తులో ధరలు ఇంకా పెరగవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## ఎస్‌బీఐ నుంచి భారీ కానుక డిపాజిట్లపై వడ్డీ పెంపు!




**న్యూఢిల్లీ,** దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకైన ఎస్‌బీఐ వినియోగదారులకు గుడ్‌న్యూస్ అందించింది. రూ.3 కోట్లకు పైబడిన బల్క్ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు పెంచినట్లు బ్యాంక్ ప్రకటించింది. ఈ కొత్త రేట్లు మార్చి 15, 2026 నుంచి అమల్లోకి వచ్చాయి.బ్యాంక్ వెల్లడించిన వివరాల ప్రకారం, 46 నుంచి 179 రోజుల గడువు ఉన్న డిపాజిట్లపై వడ్డీ రేటు 5.10 శాతం నుంచి 5.35 శాతానికి పెరిగింది. అలాగే 180 రోజుల నుంచి ఒక సంవత్సరం లోపు డిపాజిట్లపై 5.60 శాతం నుంచి 5.85 శాతానికి, ఒకటి నుంచి రెండు సంవత్సరాల గడువు ఉన్న డిపాజిట్లపై 6.25 శాతం నుంచి 6.50 శాతానికి పెంపు చేసింది.వయోవృద్ధులకు మరింత లాభం కలిగేలా ప్రత్యేక రేట్లు కూడా పెంచింది. 46 నుంచి 179 రోజుల డిపాజిట్లపై 5.60 శాతం నుంచి 5.85 శాతానికి, 180 రోజుల నుంచి ఏడాది లోపు డిపాజిట్లపై 6.10 శాతం నుంచి 6.35 శాతానికి పెరిగాయి. ఇక ఒకటి నుంచి రెండు సంవత్సరాల గడువు ఉన్న డిపాజిట్లపై 6.75 శాతం నుంచి 7 శాతానికి వడ్డీ లభిస్తుంది.ఈ సవరించిన రేట్లు కొత్త డిపాజిట్లకు మాత్రమే కాకుండా, మెచ్యూరిటీ తర్వాత రీన్యువల్ చేసే డిపాజిట్లకూ వర్తిస్తాయి. అయితే గడువు పూర్తికాక ముందే డబ్బు తీసుకుంటే 1 శాతం వరకు జరిమానా కొనసాగుతుందని బ్యాంక్ స్పష్టం చేసింది.మొత్తంగా చూస్తే, పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టే వారికి ఈ నిర్ణయం మంచి లాభాలను అందించనుంది.

## నెలకు రూ.2200 జమ చేస్తే రూ.1.57 లక్షలు...




**న్యూఢిల్లీ,** ప్రభుత్వ హామీతో సురక్షిత పెట్టుబడిగా భావించే పోస్టాఫీస్ పథకాలు మళ్లీ ప్రజల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. ముఖ్యంగా చిన్న మొత్తాలతో పెద్ద నిధిని సృష్టించుకోవాలనుకునే వారికి రికరింగ్ డిపాజిట్ (ఆర్డీ) స్కీమ్ మంచి ఎంపికగా మారుతోంది.ప్రస్తుతం పోస్టాఫీస్ ఆర్డీ పథకంపై వార్షికంగా సుమారు 6.7 శాతం వడ్డీ లభిస్తోంది. ఈ స్కీమ్‌లో మీరు నెలకు రూ.2200 చొప్పున 5 సంవత్సరాలు (60 నెలలు) పెట్టుబడి పెడితే, మెచ్యూరిటీ సమయానికి మొత్తం రూ.1,57,004 పొందే అవకాశం ఉంది. ఇందులో మీ మొత్తం డిపాజిట్ రూ.1,32,000 కాగా, వడ్డీ రూపంలో రూ.25,004 అదనంగా లభిస్తుంది.ఈ పథకం ప్రత్యేకత ఏమిటంటే, కనీసం రూ.100తోనే ఖాతా ప్రారంభించవచ్చు. అలాగే ఖాతా తెరిచిన మూడు సంవత్సరాల తర్వాత అవసరమైతే మూసివేసే అవకాశం కూడా ఉంది. పోస్టాఫీస్ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండటంతో పెట్టుబడిపై పూర్తి భద్రత ఉంటుంది.నేటి పరిస్థితుల్లో మార్కెట్‌లో ఉన్న రిస్కీ ఇన్వెస్ట్‌మెంట్‌లకు బదులుగా, స్థిరమైన రాబడి కోరుకునే వారికి ఈ పథకం మంచి ఎంపికగా ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. చిన్న మొత్తాలతో పెద్ద లక్ష్యాలను చేరుకోవాలనుకునే వారికి ఇది ఉపయోగకరంగా మారుతుంది.

# ఫ్లాప్స్ తర్వాత నితిన్ కొత్త ప్లాన్



**హైదరాబాద్,** టాలీవుడ్ హీరో నితిన్ వరుస అపజయాల తర్వాత తన కెరీర్‌ను మళ్లీ గాడిలో పెట్టేందుకు కొత్త వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. ఒకప్పుడు వరుస విజయాలతో మంచి ఫామ్‌లో ఉన్న ఆయన, గత కొన్నేళ్లుగా బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలు సాధించలేకపోయారు. 'చెక్', 'రంగ్ దే', 'మ్యాస్ట్రో', 'మాచర్ల నియోజకవర్గం', 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' వంటి చిత్రాలు ప్రేక్షకులను నిరాశపరచగా, గతేడాది విడుదలైన 'తమ్ముడు', 'రాబిన్‌హుడ్' సినిమాలు కూడా విఫలమై ఆయన మార్కెట్‌పై ప్రభావం చూపాయి. ఈ పరిస్థితుల్లో కథల ఎంపికలో మార్పులు చేస్తూ, సక్సెస్ ట్రాక్‌లోకి తిరిగి రావాలని నితిన్ కసిగా ప్రయత్నిస్తున్నాడు.ప్రస్తుతం ఆయన టాలెంటెడ్ దర్శకుడు వి.ఐ. ఆనంద్ దర్శకత్వంలో ఒక భారీ సైన్స్ ఫిక్షన్ చిత్రంలో నటిస్తున్నారు. విభిన్న కాన్సెప్ట్‌లతో సినిమాలు తెరకెక్కించే ఆనంద్, నితిన్ కోసం కొత్త తరహా కథను సిద్ధం చేయడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇదిలా ఉండగా, నితిన్ మరో రెండు ఆసక్తికర ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాడు. అందులో ఒకటి 'ఆయ్' చిత్రంతో బ్లాక్‌బస్టర్ అందుకున్న దర్శకుడు అంజి చెప్పిన కథ. ఈ సినిమాను నితిన్ తన సొంత నిర్మాణ సంస్థ శ్రేష్ఠ్ మూవీస్ బ్యానర్‌పై నిర్మించనున్నారు. జూలైలో షూటింగ్ ప్రారంభించి, వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని యోచిస్తున్నారు.ఇదే కాకుండా మరో ప్రముఖ నిర్మాణ సంస్థలో ఒక కొత్త దర్శకుడితో సినిమా చేయడానికి కూడా నితిన్ సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఆ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో వెలువడే అవకాశముంది. 2002లో తేజ దర్శకత్వంలో వచ్చిన 'జయం' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన నితిన్, 'దిల్', 'సై' చిత్రాలతో యూత్‌కు దగ్గరయ్యాడు. మధ్యలో వచ్చిన ఫ్లాప్స్ తర్వాత 2012లో విడుదలైన 'ఇష్క్' సినిమాతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చి, 'గుండె జారి గల్లంతయ్యిందే', 'హార్ట్ ఎటాక్', 'అ ఆ', 'భీష్మ' వంటి విజయాలతో తన స్థానాన్ని బలపరిచాడు. ముఖ్యంగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో వచ్చిన 'అ ఆ' ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా నిలిచింది. ఇప్పుడు మరోసారి కొత్త కథలతో ప్రేక్షకులను ఆకట్టుకోవాలనే లక్ష్యంతో నితిన్ ముందుకు సాగుతున్నాడు.

# 'ఉస్తాద్ భగత్ సింగ్'కు కలెక్షన్ షాక్




**హైదరాబాద్,** ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం బాక్సాఫీస్ వద్ద అనూహ్య మలుపు తీసుకుంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, దర్శకుడు హరీష్ శంకర్ కాంబినేషన్‌లో భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం మొదటి రోజు మంచి వసూళ్లు సాధించినప్పటికీ, రెండో రోజు కలెక్షన్స్‌లో భారీ పతనం నమోదైంది. ఉగాది సందర్భంగా విడుదలైన ఈ సినిమా తొలి రోజు దేశవ్యాప్తంగా సుమారు రూ. 34 కోట్లకు పైగా నెట్ వసూళ్లు సాధించగా, రెండో రోజు మాత్రం ఆ వేగాన్ని కొనసాగించలేక సుమారు రూ. 9 కోట్లకే పరిమితమైంది. రెండు రోజుల్లో మొత్తం ఇండియా నెట్ కలెక్షన్స్ సుమారు రూ. 44 కోట్లకు చేరగా, ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 59 కోట్ల గ్రాస్ వసూళ్లు వచ్చినట్లు సమాచారం.రెండో రోజు కలెక్షన్స్ పడిపోవడానికి పలు కారణాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా సినిమాకు వచ్చిన మిశ్రమ స్పందన ప్రేక్షకులను కొంత వెనక్కి తగ్గేలా చేసింది. అదనంగా వర్కింగ్ డే కావడం వల్ల థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య తగ్గింది. మరోవైపు రణవీర్ సింగ్ నటించిన 'ధురంధర్ 2' హిందీ వెర్షన్ పోటీ కూడా కొంత ప్రభావం చూపినట్లు ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా నైజాం ప్రాంతంలో ఈ పోటీ స్పష్టంగా కనిపించింది.ప్రస్తుతం ఈ సినిమా భవితవ్యం పూర్తిగా వీకెండ్ కలెక్షన్స్‌పైనే ఆధారపడి ఉంది. రంజాన్ సెలవులు, శని–ఆదివారాల్లో వసూళ్లు పెరిగితేనే చిత్రం మళ్లీ పుంజుకునే అవకాశం ఉంది. అయితే పోటీ మరింత పెరగనుంది. 'ధురంధర్ 2' తెలుగు వెర్షన్ కూడా విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో పరిస్థితి సవాలుగా మారింది.పవన్ కళ్యాణ్ గత చిత్రం 'ఓజీ' భారీ విజయానంతరం వచ్చిన ఈ సినిమాపై అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. కానీ ప్రస్తుత ట్రెండ్ చూస్తే, ఈ చిత్రం విజయావకాశాలు పూర్తిగా వచ్చే రెండు రోజుల ప్రదర్శనపైనే ఆధారపడి ఉన్నట్లు స్పష్టమవుతోంది.

# ఒక్క నిమిషం కూడా వేస్ట్ చేయొద్దు..



**హైదరాబాద్,** ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టులో ఉత్సాహం, ఉత్కంఠ పెరిగిపోయింది. గత సీజన్‌లో చారిత్రాత్మక విజయం సాధించిన ఆర్సీబీ ఈసారి కూడా అదే జోరును కొనసాగించాలని గట్టి సంకల్పంతో సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో జట్టు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ తన సహచరులకు గట్టి హెచ్చరికతో పాటు ప్రేరణనిచ్చే సందేశాన్ని ఇచ్చాడు.మార్చి 28న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగనున్న తొలి మ్యాచ్‌కు ముందు ఆర్సీబీ శిబిరంలో విరాట్ చేసిన ప్రసంగం ఇప్పుడు విస్తృతంగా చర్చనీయాంశమైంది. జట్టు అధికారిక సామాజిక మాధ్యమాల్లో విడుదలైన వీడియోలో కోహ్లీ చాలా గంభీరంగా మాట్లాడుతూ, ప్రతి క్షణాన్ని వినియోగించుకోవాలని ఆటగాళ్లను హెచ్చరించాడు. గత రెండు మూడు సంవత్సరాల కష్టానికి ఫలితంగా గత ఏడాది టైటిల్ సాధించామని గుర్తుచేసిన అతను, ఈసారి సవాలు మరింత కఠినంగా ఉండబోతోందని స్పష్టం చేశాడు.ఇతర జట్లు తమపై మరింత దూకుడుతో దాడి చేయబోతున్నాయని, అందుకే ప్రాక్టీస్ సెషన్లలో ఒక్క నిమిషం కూడా వృథా చేయకూడదని కోహ్లీ సూచించాడు. వచ్చే రెండున్నర నెలలు ప్రతి ఆటగాడు నూట ఇరవై శాతం శ్రమించాల్సిందేనని, అదే విజయానికి మార్గమని పేర్కొన్నాడు. అతని ఈ మాటలతో జట్టు ఆటగాళ్లలో కొత్త ఉత్సాహం నింపబడినట్లు తెలుస్తోంది.ఈ సీజన్‌లో రజత్ పటిదార్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టగా, విరాట్ కోహ్లీ జట్టుకు మార్గదర్శిగా వ్యవహరిస్తున్నాడు. కోచ్ ఆండీ ఫ్లవర్ నేతృత్వంలో వేలం ద్వారా జట్టును మరింత బలపరిచామని యాజమాన్యం నమ్మకంగా ఉంది. అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో పాటు కొత్త ప్రతిభావంతులు జట్టులో చేరడం ఆర్సీబీకి అదనపు బలం కలిగిస్తోంది.గత సీజన్‌లో అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఫైనల్లో పంజాబ్ జట్టును ఓడించి తొలి టైటిల్ గెలిచిన ఆర్సీబీ, ఈసారి కూడా అదే జోష్‌తో బరిలోకి దిగేందుకు సిద్ధమవుతోంది. విరాట్ కోహ్లీ ఇచ్చిన హెచ్చరికతో జట్టు ఇప్పుడు మరింత కట్టుదిట్టంగా సిద్ధమవుతుండటం గమనార్హం. ఈసారి కూడా ఆర్సీబీ తన విజయ పరంపరను కొనసాగిస్తుందా లేదా అనేది అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# ముంబై ఇండియన్స్ నంబర్ వన్..



**హైదరాబాద్,** ఐపీఎల్ అంటేనే ఫోర్లు, సిక్సర్ల మోత మోగే టోర్నీ. ప్రతి సీజన్‌లో బ్యాటర్ల విధ్వంసంతో అభిమానులకు పండగ వాతావరణం నెలకొంటుంది. ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు ఒక ఆసక్తికర గణాంకం వెలుగులోకి వచ్చింది. ఇప్పటివరకు ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు బాదిన జట్టు ఏదన్న ప్రశ్నకు స్పష్టమైన సమాధానం దొరికింది.ఈ జాబితాలో ముంబై ఇండియన్స్ అగ్రస్థానంలో నిలిచి తన ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించింది. ఇప్పటివరకు ఈ జట్టు మొత్తం 1823 సిక్సర్లు బాది అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా వంటి దూకుడైన బ్యాటర్లు జట్టులో ఉండటంతో ఈ రికార్డు సాధ్యమైంది. గతంలో కీరన్ పొలార్డ్ వంటి విధ్వంసక ఆటగాళ్లు కూడా ఈ జట్టు సిక్సర్ల ఖాతాను భారీగా పెంచడంలో కీలక పాత్ర పోషించారు. ముంబై జట్టు ఆరంభం నుంచే దూకుడైన ఆటతీరుతో ప్రసిద్ధి చెందడం వల్ల ఈ రికార్డు సాధించడం ఆశ్చర్యకరం కాదు.రెండో స్థానంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నిలిచింది. ఈ జట్టు ఇప్పటివరకు 1774 సిక్సర్లు బాదింది. విరాట్ కోహ్లీతో పాటు గతంలో ఏబీ డివిలియర్స్, క్రిస్ గేల్ వంటి ప్రపంచ స్థాయి హిట్టర్లు ఆర్సీబీకి ప్రాతినిధ్యం వహించడం ఈ రికార్డుకు ప్రధాన కారణం. ముంబైతో పోలిస్తే తేడా చాలా తక్కువగా ఉండటంతో ఐపీఎల్ 2026లో ఆర్సీబీ ఈ రికార్డును అధిగమించే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి.మూడో స్థానంలో చెన్నై సూపర్ కింగ్స్ నిలిచింది. ఈ జట్టు ఇప్పటివరకు 1610 సిక్సర్లు బాదింది. మహేంద్ర సింగ్ ధోనీ నాయకత్వంలో సీఎస్‌కే ఎప్పుడూ స్థిరమైన ప్రదర్శన కనబరుస్తూ వస్తోంది. సురేష్ రైనా, షేన్ వాట్సన్ వంటి ఆటగాళ్లతో పాటు ధోనీ స్వయంగా కొట్టిన సిక్సర్లు ఈ జట్టును టాప్ 3లో నిలిపాయి.ఇటీవలి సంవత్సరాల్లో ఐపీఎల్‌లో బ్యాటింగ్ ధోరణి పూర్తిగా మారిపోయింది. సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్ వంటి జట్లు కూడా సిక్సర్ల వర్షం కురిపిస్తూ కొత్త రికార్డులను సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా 2024 సీజన్‌లో హైదరాబాద్ జట్టు ఒకే సీజన్‌లో భారీ సంఖ్యలో సిక్సర్లు బాది అందరినీ ఆశ్చర్యపరిచింది. అలాగే 2025లో పంజాబ్ జట్టు కూడా అద్భుత ప్రదర్శనతో సిక్సర్ల రేసులో ముందుకు వచ్చింది.ఈ పరిణామాలను చూస్తుంటే రాబోయే రోజుల్లో ఐపీఎల్‌లో సిక్సర్ల రికార్డులు మరింత మారే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో ఈ సిక్సర్ల యుద్ధం ఎంత రసవత్తరంగా మారుతుందో అన్న ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com